# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.05-08-2015 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 27-07-2015.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/107- ది.07-05-2015న జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/108- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/109- మచిలీపట్నం పురపాలక సంఘం నందు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీమతి జె. మునిలక్ష్మి వారి భర్త గుంటూరులో నివసించుచున్నారనియు మరియు వారి తల్లి గారికి అనారోగ్యము కారణంగా గుంటూరులోనే వైద్యం పొందుచున్నందువలన G.O.Ms.No.932 ది.19.08.2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై వారి సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలి అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.K2-148885/14)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.12, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

4/110- కానూరు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా యం.పి.పి.స్కూలు నందు యస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీమతి పి.శిరిషా గారు వారి తల్లిదండ్రులు విజయవాడలో స్థిరనివాసులై ఉన్నందువలన మరియు వారికి ఆమె సేవలు అవసరమైయున్నందని ఆమె సర్వీసును విజయవాడ నగరపాలక సంస్థ ఉపాధ్యాయ సర్వీసుకు బదిలీ చేయుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నందు వలన సదరు విషయమై అర్జిదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారిచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc. K2-112639/15)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.98, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

5/111- కొండవీటి గ్రామం యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా యం.పి.యు.పి.స్కూలులో పనిచేయుచున్న శ్రీమతి.కె.రూన్సీరాణి, యస్.జి.టి. గారు వారి భర్త విజయవాడ నగరపాలక సంస్థ, కేర్ అండ్ షేర్ స్కూలులో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్నందువలన స్పౌస్ కేస్ పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నదని మరియు G.O.Ms.No.932 ది.19.08.2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై బదిలిని అంగీకరించవచ్చును.

కనుక సదరు విషయమై అర్జిదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారిచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.99, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

6/112- మందాడి గ్రామం, వెలుదుర్తి మండలం, గుంటూరు జిల్లా యం.పి.ఇ..స్కూలులో పనిచేయుచున్న శ్రీమతి ఓ.కృష్ణవేణి, యస్.జి.టి. గారు వారి భర్త విజయవాడ నందు జూనియర్ కాలేజిలో లెక్చరర్‌గా పనిచేయుచున్నందువలన స్పౌస్ కేస్ పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నదని మరియు G.O.Ms.No.932 ది.19.08.2006లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై బదిలిని అంగీకరించవచ్చును.

కనుక సదరు విషయమై అర్జిదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారిచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.100, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

7/113- జగ్గయ్యపేట, జగ్గయపేట మండలం, కృష్ణా జిల్లా యం.పి.పి.యస్. స్కూలులో పనిచేయుచున్న శ్రీమతి బి నాగమణి, యస్.జి.టి. గారు వారి భర్త విజయవాడ నగరపాలకసంస్థ స్కూలులో యస్.జి.టి.గా పనిచేయుచున్నందువలన స్పౌస్ కేస్ పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నదని మరియు G.O.Ms.No.932 ది.19.08.2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై బదిలిని అంగీకరించవచ్చును.

కనుక సదరు విషయమై అర్జిదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.101, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

8/114- విజయవాడ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీ ఎ.సుధాకర్ గారు వృద్దులైన వారి తల్లిదండ్రులు వారి స్వగ్రామమైన కృష్ణా జిల్లా వాత్సవాయ్య మండలం, మక్కపేట గ్రామం నందు నివసించుచూ అనారోగ్యముతో బాధపడుచున్నారనియు వారికి అతని సేవలు అవసరమైనందున మరియు అదే మండలంలో

స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీ యస్.చలపతిరావు విజయవాడ నగరపాలక సంస్థ ఉపాధ్యాయ సర్వీసుకు బదిలీ అగుటకు అంగీకారం తెలిపియున్నారు కావున పరస్పర బదిలీ పద్ధతిపై వారి సర్వీసును కృష్ణా జిల్లా సర్వీసుకు బదిలీచేయవలసినదిగా కోరియున్నారు.

కావున సదరు పరస్పర బదిలీ విషయమై పై అర్జీదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారిచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.102, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

9/115 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వీధి దీపముల నిర్వహణను M/s.రియల్ ఎనర్జీ సంస్థ వారు జూన్ 2008 నుండి మొదలు పెట్టి క్రమముగా చివరి కంట్రోల్ యూనిట్‌ను ఆగష్టు 2009 నాటికి ఏర్పాటు చేసినారు. అప్పటి నుండి వీధి దీపముల నిర్వహణను కొనసాగిస్తున్నారు. వీరి కాల పరిమితి ది.31-05-2015 తో ముగియుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు ఉన్న మొత్తము దీపములు 30,641. ఈ మొత్తము దీపములు M/s.రియల్ ఎనర్జీ సంస్థ ద్వారా 28,200 (సుమారుగా) నిర్వహింపబడుచున్నవి. మిగిలిన దీపములు 2,441 (సుమారుగా) నగరపాలక సిబ్బందిచే నిర్వహింపబడుట జరుగుచున్నది.

పైన తెలిపిన 28,200 (సుమారుగా) వీధి దీపములను M/s. రియల్ ఎనర్జీ సంస్థ వారు ఎనర్జీ సేవింగ్స్ పద్ధతి ద్వారా నిర్వహణ చేపట్టుచున్నందున అందులకుగాను సుమారుగా నెలకు రూ.26,00,000/- బిల్లులను చెల్లించవలసియున్నది, మెయింటనెన్స్ లోపాలు మరియు వెలగని దీపములకు అగ్రిమెంట్ నిబంధనల ప్రకారము మరియు వివిధ రకములైన మినహాయింపులు పోను సుమారుగా రూ.20,00,000/-లు వరకు బిల్లులకు చెల్లించుట జరుగుచున్నది. నగరపాలక సంస్థ సిబ్బందినే నిర్వహించుటకు సుమారుగా నెలకు రూ.2,50,000/- ఖర్చు అగుచున్నది మరియు ఎనర్జీ సేవింగ్స్‌పోగా ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి సుమారు నెలకు రూ.61,50,000/-లు నగరపాలక సంస్థ వారు చెల్లించుచున్నారు.

పైన తెలిపిన వివరముల ప్రకారము వీధి దీపముల నిర్వహణకుగాను విద్యుత్ బిల్లులతో కలిపి నెలకు సుమారుగా రూ.84,00,000/-లు ఖర్చు అగుచున్నది.

కేంద్ర ప్రభుత్వం వారు 24 x 7 గంటల పాటు విద్యుత్ సౌకర్యం కల్పించు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకటిగా గుర్తించినది. దీని నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విద్యుత్ ఆదా చేయుటకు తీసుకున్న చర్యలలో భాగంగా రాష్ట్రంలో వివిధ నగరపాలక సంస్థలు మున్సిపాలిటీల యందలి వీధి దీపములను ఎల్.ఇ.డి దీపములుగా మార్చి నిర్వహించుటకుగాను ప్రభుత్వ కార్యదర్శి **(MA & UD)** వారి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి, కమిటీ వారు వివిధ పర్యాయములు చర్చించిన పిదప మొదటి దశలో 13 మున్సిపాలిటీలు మరియు 20 రాజధాని నగర ప్రాంతములలో ఇ.ఇ.ఎస్.ఎల్ వారి ద్వారా పి.పి.పి. పద్ధతిలో నిర్వహించుటకు నిర్ణయించి జీ.వో.ఆర్.టి నెం.74, తేది.04-02-2015 విడుదల చేసి ఇ.ఇ.ఎస్.ఎల్, నోయిడా, ఉత్తరప్రదేశ్ వారితో విజయవాడ నగరపాలక సంస్థ యందు గల సుమారు 30,000 వీధి దీపములకుగాను వివిధ రకముల సామర్థ్యము గల LED దీపములతో అమర్చి సి.సి.యమ్.ఎస్. (సెంట్రల్ కంప్యూటర్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా నిర్వహించుట కొరకు ఎగ్రిమెంటు అగుటకు డ్రాఫ్ట్ అగ్రిమెంటును కమిటీ వారు తయారుచేసి పిపిపి పద్ధతిలో నిర్వహణ నిమిత్తము బిల్లుల చెల్లింపు వివరములు తెలియపరిచినారు మరియు ఇంజినీర్-ఇన్-ఛీఫ్ వారి లెటర్ నెంబర్ 108/టి3/ఎఇ/ఎస్‌టిఎల్/15, తేది.16-04-2015 ప్రకారము 17-04-2015 వ తేదీన తుళ్ళూరులో కమీషనర్, పి.ఎమ్.సి వారిని అగ్రిమెంటు అవ్వవలసినదిగా గౌరవ పురపాలక శాఖా మంత్రివర్యులు కోరియున్నారని తెలియపరిచినారు. అంచనా మొత్తము మరియు ఇ.ఎమ్.ఐ అసలు పని జరిగినదాని ప్రకారము ఉండునని తెలిపరిచినారు మరియు పిపిపి పద్ధతిలో ఏడు సంవత్సరములు నిర్వహించుటకు నిర్ణయించినారు. ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారము వీధి దీపములను LED వీధి దీపములతో మార్చినచో ప్రస్తుతం M/s.రియల్ ఎనర్జీ వారిచే నిర్వహించబడుతున్న సేవింగ్ పరికరములు ఉపయోగించుటకు వీలుపడదు. ఈ విషయముపై తెలియజేయునది ఏమనగా అగ్రిమెంటు అగు సందర్భములో EESL వారు నెలకు EMI రూ.57,31,125/-లు అగునని తెలిపినారు. తదుపరి EESL వారు LED లైట్లు వేయుటకు పిలిచిన

టెండర్లలో ఫైనల్ అయిన రేట్ల ఆధారంగా ఫైనాన్సియల్ వివరములు చర్చించి EMI షుమారుగా రూ.44,73,070/-లు అగునని కమీషనర్ గారితో జరిగిన సమావేశములో తెలియజేసినారు.

**ప్రభుత్వము పంపిన డ్రాఫ్ట్ అగ్రిమెంటునందలి ముఖ్యాంశాలు :-**

- బూట్ పిరియడ్ - 7 సంవత్సరములు
- కాపిటల్ అంచనా - 19.50 కోట్లు
- డెబిట్ ఈక్విటి నిష్పత్తి - 80 : 20
- ప్రాజెక్టు మేనేజ్‌మెంటు చార్జీలు - 3% (Maximum)
- ఆపరేషన్ మెయిన్‌టనెన్స్ 7 సంవత్సరములు EESL వారిచే చేయబడును
- వార్షిక మెయిన్‌టనెన్స్ ఖర్చు - 4% (Maximum)
- కన్‌వెన్షనల్ పద్ధతిలో బేస్ లైన్‌గా తీసుకొని దానిలో 50% సేవింగ్స్ చేయబడును
- 50% సేవింగ్స్ రాని యెడల పెనాల్టి వేయబడును
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు చార్జీలు - 3% (అదనంగా చేర్చినది)
- EESL వారికి బిల్లులు చెల్లించుటకు ESCROW ACCOUNT మెయిన్‌టైన్ చేయవలసివున్నది.
- EMI సమారుగా రూ.44,73,070/-లు EESL వారికి చెల్లించవలసివుండును.

పై తెలిపిన వివరముల ప్రకారము ఎల్.ఇ.డి దీపములతో నిర్వహణకు అగు ఖర్చు మొత్తం రూ.78,54,775/-లు (EMI రూ.44,73,070/- + విద్యుత్ బిల్లులు రూ.33,81,705/-) అగును. పిపిపి కాల పరిమితి 7 సంవత్సరములు ముగిసిన పిదప ఎల్.ఇ.డి వీధి దీపములు నగరపాలక సంస్థ వారికి స్వాధీనపరచబడును. దీనికి సంబంధించిన బిల్లులను చెల్లించుటకు ప్రత్యేకముగా **ESCROW ACCOUNT** ను షెడ్యూల్డ్ బ్యాంక్‌లో ఖాతా తెరచి నెలవారీ బిల్లులు చెల్లించవలసియుండును.

**ఉపయోగములు :-**

1) LED వీధి దీపములు వినియోగం వలన విద్యుత్ మునుపటి కంటే ఎక్కువ ఆదా అగును. విద్యుత్ ఆదా చేయుట ద్వారా వాతావరణ కాలుష్యాన్ని కొంత మేర అరికట్టవచ్చును.

2) విద్యుత్ సంస్థ ద్వారా విద్యుత్ చార్జీలు పెంచిననూ M/s.Energy Efficiency Services Ltd., వారికి చెల్లించవలసిన మొత్తము పెరగదు. దీని వలన 7 సంవత్సరములకు సుమారు రూ.50 లక్షలు వరకు నగరపాలక సంస్థకు ఆదా అగును.

3) ప్రతిరోజు 20,977 units కరెంట్ ఆదా అగును.

4) సెంట్రల్ కంప్యూటర్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా వెలగని బల్బులు ఒక ప్రదేశము నుండి ఔట్ డోర్ సిబ్బంది అవసరంలేకుండా గుర్తించి వెంటనే రిపేరు చేయుటకు అవకాశము ఉండుట వలన ప్రజలకు సత్వర సేవలు అందించగలము.

5) LED దీపములతో మార్చుట వలన తీసివేసినటువంటి పాత వీధి దీపములను అమ్మటం వలన సుమారు రూ.3.00 కోట్లు ఆదాయము వచ్చును.

6) ప్రస్తుతము ఉన్నటువంటి M/s. Real Energy నుండి ESCO సిస్టిమ్‌ను స్వాధీన పరచుకుని నగరపాలక సంస్థ వారిచే నిర్వహించినచో విద్యుత్ బిల్లులు కాకుండా నిర్వహణ ఖర్చు నెలకు సుమారుగా రూ. 27.00 లక్షలు అగును మరియు అదనముగా 65 బాక్సులను సేవర్ మరియు టైమర్ సర్క్యూట్స్ ఏర్పాటు చేయవలసి వుండును. దానికి సుమారుగా అగు ఖర్చు 65 x 50,000 = 32,50,000.00 రూపాయలు.

7) LED వీధి దీపములు ప్రస్తుతము ఉన్న వీధి దీపముల కంటే మన్నిక ఎక్కువ కాలము ఉండుట వలన తదుపరి నిర్వహణ ఖర్చు భారము నగరపాలక సంస్థ పై తగ్గును.

8) LED వీధి దీపముల యొక్క వెలుగు, సహజ కాంతికి సుమారు 70% వరకు ఉండును.

9) LED వీధి దీపములతో మార్చుట వలన ప్రస్తుతం చెల్లించుచున్న విద్యుత్ బిల్లులు రూ.61.50 లక్షల నుండి రూ.33.81 లక్షలకు తగ్గును.

10) మెసర్స్ రియల్ ఎనర్జీ వారి ద్వారా వీధి దీపములు నిర్వహణ చేపట్టుటకు నెలకు సుమారుగా రూ.84,00,000/- ఖర్చు అగుచున్నది. (నిర్వహణ ఖర్చు రూ.22,50,000/- + విద్యుత్ బిల్లులు రూ.61,50,000/-) అదే ఎల్.ఇ.డి వీధి దీపములు మార్చుట వలన నెలకు సుమారుగా రూ.78,54,775/-లు ఖర్చు అగును. (నెలకు EMI రూ.44,73,070/- + విద్యుత్ బిల్లులు రూ.33,81,705/-)

కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరమునకు LED దీపములు అమర్చుటకు M/s. ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్, నోయిడా వారితో అయిన అగ్రిమెంటు కాపీని సమాచారము మరియు ఆమోదము నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (Rc.E.3-118560/2015)
(పై అంశము స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.124, తేది: 04-07-2015 నందు కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించినారు).

10/116 – Sub: Vijayawada Municipal Corporation – Smart Cities Mission launched-preparedness and submission to GoI for Smart City challenge - communicated score cards to assess the performance and financial stability of urban local bodies – convening of citizens meetings- council resolution-approval of score card particulars,– submitted for council approval-reg.

Ref:
1. Memo for GoAP No. 20950/UBS/2015 dtd 30.06.2015
2. D.O. Lr No K 15016/10/SC-2015(Pt-II), dtd 08.06.2015 of Joint Secretary (UD&MD), MoUD, GoI guidelines for Smart cities.
3. Lr from Secretary, MoUD No. K. 15016/10/SC/(Pt-II) dtd 26-05-15
4. Smart City mission guidelines released on 25.06.2015 by GoI

*************

The Hon'ble Prime Minister launched a flagship programme namely Smart Cities Mission on 25th June, 2015 for improving quality of life and attracting people and investment to the cities by releasing year wise grants in five years plan.

The objective of the Smart Cities Mission is to promote cities that provide core infrastructure and give a decent quality of life, a clean and sustainable environment and application of smart solutions to its citizens. The focus is on sustainable and inclusive development and the idea is to look at compact areas, create a replicable model which will act like a light house to other aspiring cities. It is meant to set examples that can be replicated both within and outside the smart city, catalyzing the creation of similar smart cities in various regions and parts of the country.

The smart cities will be short listed on the basis of Smart City Challenge with conditions precedent and scoring criteria ( Ref: Form 2 of Smart City guidelines). The Stage 1 of the competition is intra- State, where the State is expected to shortlist by 31st July, 2015, potential smart cities based on conditions precedent and scoring criteria set out in the guidelines, and the highest scoring potential Smart Cities will be short listed and recommended to participate in Stage 2 of the Smart City Challenge.

In the stage 2 at the National level, after receipt of proposals from the State Governments, these 100 cities will be evaluated by a Committee involving a panel of national and international experts, organizations and institutions. As informed during the launch conference, only 20 cities will be picked up for the Smart City Mission initially.

The winner cities shall then create a Special Purpose Vehicle (SPV) and prepare their Smart City Proposal (SCP) outlining their vision, chosen Model of Development and Plan for mobilisation of resources for the Smart Cities.

In the event of the State not winning all its three allocated cities in the first round, those cities not winning or other cities as decided by the High Power Steering Committee (HPSC) will work on improving their SCPs for consideration in the next round. Depending on the nature of the SCPs and outcomes of the first round of the Challenge, the MoUD may decide to provide handholding assistance to the potential Smart Cities to upgrade their proposals before starting the next round.

The guidelines mandate that The Smart City Mission monitoring is carried out through 3 different committees one at National level (Apex Committee), one at State level High Power Steering Committee (HPSC) and one at City level (Smart City Advisory Forum). The implementation will be done by a Special Purpose Vehicle (SPV) established at city level.

To participate in the Smart City Challenge, the council agrees to comply and fullfill the conditions precedent and duly fill in the Score Card (Form- 2) that shall help assess the ULB's performance, financial stability on several parameters.

Further the score card mandates a Council resolution along with a Citizen consultation and an Inter-departmental Task Force consisting of parastatal bodies, Urban Local Body (ULB), Organizations and Urban Development Authorities (UDAs) to be constituted in order to make the city Smart (Form 1, Part-4). With respect to Citizen consultation the council shall ensure that ward level consultation meetings will be conducted with specific agenda and benefits of Smart City Mission explained.

The Council shall further if selected ensure and agree to the creation of a Special Purpose Vehicle (SPV) for the implementation of the Smart City Mission in our City. It is undertaken that the ULB will adopt best practices to create an empowered SPV to the extent and as provided under the municipal act. The SPV shall also delegate the rights and obligations of the municipal council with respect to the Smart City. The council shall delegate the decision making powers available to the ULB under the municipal act/ Government rules to the Chief Executive Officer of the SPV. The council shall also delegate the approval or decision making powers available to the Urban Development Department / Local Self Government department / Municipal Administration department to the Board of Directors of the SPV in which the State and ULB are represented. The council shall also delegate the matters that require the approval of the State Government to the State Level High Powered Steering Committee (HPSC) for Smart Cities.

In view of the introduction of the Smart City Mission for the holistic development of the urban people the Score Card with 15 parameters has been submitted herewith to the council for approval with a request to accord permission for onward submission to the Government of India through the Government of Andhra Pradesh for the participation and

selection of Vijayawada Municipal Corporation in the Smart city Challenge in contention with the corporation may provide best infrastructure required with the Smart City Mission.

Hence the matter is placed before the council: "for agreeing to the proposal to make the city Smart, and to submit the proposal in accordance with Smart City guidelines. If selected, the council may undertake to abide by the Smart city Mission Guidelines/ conditions of Government of India and Government of Andhra Pradesh including those relating to the financing, funds release and SPV"

This is submitted for approval of council.

**(తెలుగు అనువాదము ఇందుతో జతచేయడమైనది)**

(Rc.E9-134307/2015)

11/117- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రకాశం రోడ్డు మరియు గోపాలరెడ్డి మధ్య ఎన్.టి.ఆర్ పార్కింగ్ కమ్ కమర్షియల్ కాంప్లెక్సును 1998వ సం.లో నిర్మించబడినది. అప్పటి అవసరములు మరియు ఆర్థిక పరిస్దితి దృష్ట్యా సెల్లారు మరియు లోయర్ గ్రౌండు ఫ్లోర్లు పార్కింగ్ నిమిత్తము మరియు అప్పర్ గ్రౌండ్ ఫ్లోరు కమర్షియల్ షాపుల నిమిత్తము నిర్మించుట జరిగినది. సదరు నిర్మాణము చేపట్టినప్పుడు మూడు ఫ్లోర్లు నిర్మించినను భవిష్యత్తు అవసరములు దృష్టిలో ఉంచుకొని అదనముగా మరియొక రెండు ఫ్లోర్లు నిర్మించుటకు అవకాశము ఉండునట్లు బిల్డింగు డిజైన్ చేయడమైనది. ప్రస్తుతము అప్పర్ గ్రౌండు ఫ్లోరు నందు మొత్తము 119 షాపులు కలవు.

అందుపై ప్రస్తుతము పెరుగుచున్న అవసరములు మరియు ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచు చర్యలలో భాగముగా కౌన్సిల్ వారి తీర్మానము నెం.4/172, తేది: 25-4-2013 మేరకు ప్రాజెక్టు వ్యయము, ప్లానులు, డీటైల్డు రిపోర్టు, స్పెసిఫిక్ అనాసిస్ రిపోర్టు మొదలగునవి తయారు చేయుటకు M/s.CIST Infrastructure, విజయవాడ కన్సల్‌టెంట్ వారికి అప్పగించడమైనది.

మెసర్స్ సిస్ట్ కన్సల్‌టెంట్ వారి నివేదిక ప్రకారము మొదటి అంతస్తు నందు 37,389 చదరపు అడుగులు మరియు రెండవ అంతస్తు నందు 37,389 చదరపు అడుగులు నిర్మాణము చేపట్టవచ్చును. పై రెండు ఫ్లోర్లు నిర్మించుటకుగాను షుమారు రూ.11.04 కోట్లకు అంచనాలు రూపొందించడమైనది. నిర్మాణము ఈ క్రింది తెలిపిన ఏదైనా ఒక పద్ధతితో చేపట్టవచ్చును.

(1) కార్పోరేషన్ సాధారణ నిధులతో నిర్మాణము పూర్తిచేసి షాపులకు గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.

(2) ఆర్థిక సంస్థల నుండి ఋణమును తీసుకొని నిర్మాణము పూర్తిచేసి షాపులకు గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.

(3) గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై షాపులు ముందుగా ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించి వచ్చిన నిధులతో నిర్మాణము చేపట్టుట.

(4) పి.పి.పి. పద్ధతిపై భాగస్వామిని నిర్ణయించి కార్పోరేషన్ వాటాగా వచ్చిన షాపులను గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.

(5) మరియు ఏదైనా ఉత్తమ పద్ధతి అని భావించిన యెడల ఆ పద్ధతిపై.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రకాశం రోడ్డు మరియు గోపాలరెడ్డి రోడ్డు మధ్య ప్రస్తుతము ఉన్న ఎన్.టి.ఆర్ పార్కింగ్ కమ్ కమర్షియల్ కాంప్లెక్స్‌పై అదనముగా రెండు అంతస్తులు నిర్మించుట కొరకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.11.04 కోట్లు మంజూరు కోరుచూ మరియు అందులకు అవసరమగు నిధులను పైన

పేర్కొనబడిన ఏదైనా ఒక పద్ధతిపై నిర్మాణము చేపట్టుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఆఫీసు వారు వ్రాసిన సూచన కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.EE3-106134/2013)

12/118- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి సర్కిల్ కార్యాలయము అవరణలో గౌ: ముఖ్యమంత్రి గారి తాత్కాలిక క్యాంప్ ఆఫీసును ఏర్పాటు చేయుచున్నందున ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వయా గోపాలరెడ్డి రోడ్డు నుండి సదరు క్యాంప్ ఆఫీసుకు రోడ్లను వెడల్పు చేసి తారు రోడ్లు వేయవలసినదిగా మున్సిపల్ కమీషనరు గారు ఆదేశములు ఇచ్చినందున సదరు ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వయా గోపాలరెడ్డి రోడ్డు నుండి సదరు క్యాంప్ ఆఫీసుకు వరకు తారు రోడ్లను నిర్మించుటకు అంచనాను తయారు చేయగా ఈ క్రింది విధముగా వచ్చియున్నది.

| వరుస నెం. | పని వివరము | అంచనా విలువ లక్షలలో | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వయా గోపాలరెడ్డి రోడ్డు నుండి గౌ: ముఖ్యమంత్రి గారి తాత్కాలిక క్యాంప్ ఆఫీసు వరకు తారు రోడ్లను నిర్మించుట | రూ. 159.00 లక్షలు | |

కావున పైన తెలిపిన అంచనాను అనగా రూ. 159.00 లక్షలు కౌన్సిలు వారి అనుమతి కొరకు సమర్పించిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.E.E.-III-130792 / 2015)

13/119- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి సర్కిల్ కార్యాలయము అవరణలో గౌ: ముఖ్యమంత్రి గారి తాత్కాలిక క్యాంప్ ఆఫీసును ఏర్పాటు చేయుచున్నందున ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వయా గోపాలరెడ్డి రోడ్డు నుండి సదరు క్యాంప్ ఆఫీసుకు డ్రైయిను మరియు డివైడర్లు వేయవలసినదిగా మున్సిపల్ కమీషనరు గారు ఆదేశములు ఇచ్చినందున సదరు ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వయా గోపాలరెడ్డి రోడ్డు నుండి సదరు క్యాంప్ ఆఫీసుకు వరకు డ్రైయిను మరియు డివైడర్లు నిర్మించుటకు అంచనాను తయారు చేయగా ఈ క్రింది విధముగా వచ్చియున్నది.

| వరుస నెం. | పని వివరము | అంచనా విలువ లక్షలలో | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి వేముల శ్యామలా దేవి రోడ్డు వయా గోపాలరెడ్డి రోడ్డు నుండి గౌ: ముఖ్యమంత్రి గారి తాత్కాలిక క్యాంప్ ఆఫీసు వరకు డ్రైయిను మరియు డివైడర్లు నిర్మించుట | రూ. 79.86 లక్షలు | |

కావున పైన తెలిపిన అంచనాను అనగా రూ. 79.86 లక్షలు కౌన్సిలు వారి అనుమతి కొరకు సమర్పించిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.E.E.-III-130793 / 2015)

14/120- ప్రస్తుత నగరపాలక సంస్థ కార్యాలయములోని సిబ్బందికి పనిచేయుటకు తగినంత సౌకర్యము లేదు మరియు అన్ని విభాగములకు సరిపడ చోటు లేదు. దీని వలన అన్ని విభాగముల సిబ్బందికి చాలా అసౌకర్యము కలుగుచున్నది. ప్రస్తుతం కొన్ని విభాగములు

కార్పోరేషన్ కార్యాలయము వెలుపల వేరే ప్రదేశములలోని భవనములలో విధులు నిర్వహించుట జరుగుచున్నది. ప్రస్తుత కార్యాలయ భవనము కూడా సరిపడుట లేదు మరియు చాలా పురాతనమైనది, కావున పై కప్పుకు పగుళ్ళు ఏర్పడి వర్షా కాలము నందు ముఖ్యమైన రికార్డులు కూడా పాడవుచున్నవి.

నూతన రాజధాని ఏర్పాటు చేయడము వలన విజయవాడ నగరమునకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయవలసియున్నది. కనుక ఈ కార్యాలయ భవనమును ప్రస్తుత అవసరములకు సరిపడునట్లు అన్ని వసతులతో కార్పొరేట్ ఆఫీసు స్థాయిలో నిర్మించవలసివున్నది.

ఈ కార్యాలయ నూతన భవన నిర్మాణ విషయముపై ప్లానులు, డిజైనులు మరియు అంచనాలు తయారు చేయుటకు ఒక కన్సల్టెంట్‌ను నియమించుట జరిగినది. ఈ కన్సల్టెంట్ 13 అంతస్థుల భవన నిర్మాణమును చేపట్టవచ్చునని మరియు సుమారు 1,45,845 చదరపు అడుగుల నిర్మాణమును చేపట్టవచ్చునని సూచించినారు. ఈ భవన నిర్మాణము చేయుటకు సుమారు రూ.30.00 కోట్లు ఖర్చు అగును మరియు సదరు నిర్మాణమును ఈ క్రింది సూచించిన ఏదేని ఒక పద్ధతిలో చేపట్టవచ్చును.

1) కార్పోరేషన్ నిధులతో
2) ఆర్ధిక సంస్థల ఋణ సహాయముతో
3) కార్పోరేషన్ నిధులు మరియు ఆర్ధిక సంస్థల ఋణ సహాయముతో

కావున పై తెలిపిన విధముగా 13 అంతస్తుల ఆఫీసు భవన నిర్మాణము చేపట్టుటకు పరిపాలనా ఆమోదము కొరకు రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరుటకు ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందుంచటమైనది.
(ఆర్.సి.సి.ఇ-135102/2015)

15/121- విజయవాడ నగరములోని శ్రీ కనకదుర్గమ్మవారి గుడివద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించుటకు నేషనల్ హైవే పైన ఫ్లైఓవర్ నిర్మాణం ప్రతిపాదన వున్నది. సదరు ఫ్లైఓవర్ నిర్మాణము వలన హెడ్ వాటర్ వర్క్సకి అదనంగా స్థలం అవసరమై నందున ప్రకాశం బ్యారేజ్ నుండి భవానీపురం నగర పరిధి వరకు కరకట్ట వెంట వున్న ఆక్రమణలు తొలగించి సదరు కరకట్ట వెంట వున్న ప్రభుత్వ భూమిని పైన తెలిపిన విధంగా హెడ్ వాటర్ వర్క్సు కొరకు వినియోగించుటకు మిగిలిన ప్రభుత్వ భూమిలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రణాళిక రూపొందింటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి1-101374/09)

16/122- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కు నందలి రూములలో పిల్లలకు మరియు పెద్దలకు ఉత్సాహాన్ని యిచ్చే వివిధ రకములైన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను కార్పోరేషన్‌కు ఆర్ధిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీలనుండి ఆసక్తి వ్యక్తీకరణను ఆర్.సి.హెచ్1. 120509/13 ది 16.03.2013 ప్రకారం పత్రికాముఖముగా ఆహ్వానించడమైనది.

రాజీవ్ గాంధీ పార్కు నందలి 1 నుండి 29 వరకు గల రూములలో గతములో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్‌ను ఆయా ఏజన్సీల వారు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటుచేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు రూముల నిమిత్తము లీజును చెల్లించుటకు ఇరువురు పెట్టుబడిదారులు గతంలో ఆసక్తి వ్యక్తీకరణ నందు పాల్గొనగా ప్రతిపాదనలు స్థాయీ సంఘం వారి ముందుంచగా స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.1399,1401 ది: 5.09.2013 ప్రకారము ఫండ్స్ సేకరించుటకుగాను విసి ఉడా వైస్ ఛైర్మన్ ఉడా మరియు సంబంధిత ఎంఎల్ ఏ మరియు ఎంపిలను కోరవలసినదిగా తీర్మానించియున్నారు. అందుపై ఉడా వైస్‌ఛైర్‌మెన్ గారిని లేఖ Rc.H1-120509/13 ది.16-09-2013 ప్రకారం

Rs.50,00,000/-లు కేటాయించవలసినదిగా కోరడమైనది. కానీ వారి నుండి ఎటువంటి సమాధానము వచ్చియుండలేదు (ఇటీవల ఉడా రద్దు అయినది).

కౌన్సిల్ వారి తీర్మానము నెం.367, ది.13-11-2014 నందు నగరములోని ముఖ్యమైన పార్కులపై (అనగా రాజీవ్ గాంధీ పార్కు, కె.ఎల్.రావు పార్కు, టి.వి. రాఘవయ్య పార్కు) ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు. అందుపై పై విషయములను కౌన్సిల్ వారి ముందుంచగా మరలా కౌన్సిల్ వారి తీర్మానము నెం.788, ది.9-2-2015 ప్రకారము "నగరపాలక సంస్థకు చెందిన పార్కుల అభివృద్ధి మరియు ఆదాయము దృష్టినందుంచుకొని గతములో ఆసక్తి వ్యక్తీకరణ వ్యక్తము చేసిన గుత్తేదారుని పిలిచి చర్చలను జరిపి పూర్తి సమాచారముతో తదుపరి కౌన్సిల్ సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు."

ఆందుపై ఆయా గుత్తేదారులను పిలువగా, శ్రీ పి.అన్నారావు దిగువ పేర్కొన్న విధముగా ప్రతిపాదనలు సమర్పించియున్నారు.

పెట్టుబడిదారుని పేరు : **పి.అన్నారావు**

| ప్రతిపాదిత రూములు | ప్రతిపాదిత ప్లే ఐటెమ్ | అవసరమగు ఏరియా అడుగులలో | అంచనా వ్యయము రూ.లక్షలలో | టికెట్ రేటు ఒక్కొక్కరికి పిల్లలకు మాత్రమే | ఆడుకొనుటకు అనుమతించు సమయము | నిర్మాణ కాలవ్యవధి | లీజు కాలము | VMC కు చెల్లించు లీజు మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 to 7 | బంపర్ కార్స్ - 1 unit (made in Japan) | 20x140 | 1500000/- | 20/- | 15 ని.లు | 5 నెలలు | 9 సం.లు | 7,00,000/- సంవత్సరమునకు |
| 8 to 15 | బౌలింగ్ గేమ్ - 1 unit | 20x160 | 2000000/- | 50/- | 5 రౌండ్లు 10 బాల్స్ | | | |
| 16 to 23 | i) యిన్‌ఫ్లాంటబుల్ ఐటెమ్స్ -9 నెం<br>ii) వివిధ పిల్లల రైడ్స్ - 30 నెం | 20x160 | 1500000/- | 10/- ఒక్కొక్క ఐటెమ్‌కు (say 390/-) | 10 ని.లు | | | |
| | రూమ్ రిపేర్స్ | ----- | 1000000/- | | | | | |
| | TOTAL | **60x460** | **6000000/-** | | | | | |

కావున పైన పేర్కొన్న ఆట పరికరములను రాజీవ్‌గాంధీపార్కులో పైన పేర్కొన్న 1 నుండి 23 వరకు గల నిర్దేశిత రూములలో శ్రీ పి అన్నారావు అను పెట్టుబడిదారుడు వారి స్వంత పెట్టుబడితో నగరపాలక సంస్థ యింజినీరింగ్, ఉద్యానవనశాఖ మరియు యితర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయుటకు మరియు సదరు ఎమ్యూజ్‌మెంట్ అయిటమ్స్‌ను వారే తొమ్మిది సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు నగరపాలకసంస్థకు పైన పేర్కొన్న విధముగా లీజు మొత్తము చెల్లించుటకు అంగీకరించియున్నారు.

సదరు లీజుదారు అంగీకార లేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట పై పట్టికలో నిర్దేశించిన కాల వ్యవధిలో ఆయా ప్రాజెక్టు రిపోర్టులను పూర్తిచేసి, ఆఫీసునకు సమర్పించవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా లీజు మొత్తము పై ఆరు నెలల అద్దె (అర్ధ సంవత్సరం) సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును. సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజుకాలము పూర్తి అగునంతవరకు నగరపాలక సంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండిషనులు మరియు సక్రమ నిర్వహణ ననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును.

పైన పేర్కొనిన పెట్టుబడిదారుడు వారి స్వంత పెట్టుబడులతో ఆయా ఆట పరికరములను ఏర్పాటుచేసుకొనుటకు ముందుగా అగ్రిమెంటు సమర్పించి ఆ ప్రకారము తొమ్మిది సంవత్సరములపాటు లీజుకిచ్చిన నిర్ధేశిత రూములలో ఆఫీసు వారి నియమ

నిబంధనల ప్రకారము ప్రతి మూడు సంవత్సరములకొకసారి 33 1/3% పెంచుతూ దీనిని కొనసాగించుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది (ఆర్.సి. హెచ్.1-120512/2013)

17/123- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కును మరింత ఆహ్లాదభరితముగా పిల్లలకు మరియు పెద్దలకు ఉత్సాహాన్ని యిచ్చే వివిధ రకములైన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను కార్పొరేషన్‌కు ఆర్థిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీల నుండి ఆసక్తి వ్యక్తీకరణను ఆర్.సి.హెచ్1.120509/13 ది.16.03.2013 ప్రకారం పత్రికా ముఖముగా ఆహ్వానించడమైనది.

రాజీవ్ గాంధీ పార్కు నందలి సువిశాలమైన ఖాళీ స్థలములో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్‌ను ఆయా ఏజన్సీల వారు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటుచేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు స్థలము నిమిత్తము లీజును చెల్లించుటకు ఇరువురు పెట్టుబడిదారులు గతంలో ఆసక్తి వ్యక్తీకరణ నందు పాల్గొనగా ప్రతిపాదనలు స్థాయీ సంఘం వారి ముందుంచగా స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.1398,1400 ది.5.09.2013 ప్రకారము ఫండ్స్ సేకరించుటకుగాను విసి ఉడా వైస్ ఛైర్మన్ ఉడా మరియు సంబంధిత ఎం.ఎల్.ఏ., మరియు ఎం.పి.లను కోరవలసినదిగా తీర్మానించియున్నారు. అందుపై ఉడా వైస్‌ఛైర్‌మెన్ గారిని లేఖ Rc.H1-120509/13 ది.16-09-2013 ప్రకారం Rs.50,00,000/-లు కేటాయించవలసినదిగా కోరడమైనది. కానీ వారి నుండి ఎటువంటి సమాధానము వచ్చియుండలేదు (ఇటీవల ఉడా రద్దు అయినది).

కౌన్సిల్ వారి తీర్మానము నెం.367, ది.13-11-2014 నందు నగరములోని ముఖ్యమైన పార్కులపై (అనగా రాజీవ్ గాంధీ పార్కు, కె.ఎల్.రావు పార్కు, టి.వి. రాఘవయ్య పార్కు) ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు. అందుపై పై విషయములను కౌన్సిల్ వారి ముందుంచగా మరలా కౌన్సిల్ వారి తీర్మానము నెం.788, ది.9-2-2015 ప్రకారము "నగరపాలక సంస్థకు చెందిన పార్కుల అభివృద్ధి మరియు ఆదాయము దృష్టినందుంచుకొని గతములో ఆసక్తి వ్యక్తీకరణ వ్యక్తము చేసిన గుత్తేదారుని పిలిచి చర్చలను జరిపి పూర్తి సమాచారముతో తదుపరి కౌన్సిల్ సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించియున్నారు."

ఆందుపై ఆయా గుత్తేదారులను పిలువగా, శ్రీ పి.అన్నారావు దిగువ పేర్కొన్న విధముగా ప్రతిపాదనలు సమర్పించియున్నారు.

పెట్టుబడిదారుని పేరు: పి అన్నారావు

| ప్రతిపాదిత ఏరియా | ప్రతిపాదిత ప్లే ఐటమ్ | అవసరమగు ఏరియా అడుగులలో | అంచనా వ్యయము రూ.లక్షలలో | టికెట్ రేటు ఒక్కొక్కరికి పిల్లలకు మాత్రమే | ఆడుకొనుటకు అనుమతించు సమయము | నిర్మాణ కాల వ్యవధి | లీజు కాలము | VMC కు చెల్లించు లీజు మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| రాజీవ్ గాంధీ పార్కునందు గల మ్యూజిక్ ఫౌంటైన్ దగ్గర | జెయింట్ వీల్ | 50x40 | 18 | 20/- | 20 ని.లు | 5 నెలలు | 9 సంవత్సరములు | 7,50,000/- సంవత్సరము నకు |
| | మెషిన్ ట్రీ | 150x40 | 27 | 20/- | 10 ని.లు | | | |
| | కొలంబస్ | 50x40 | 15 | 20/- | 20 ని.లు | | | |
| | TOTAL | **1100 Sqm** | **60** | | | | | |

కావున పైన పేర్కొన్న ఆట పరికరములను రాజీవ్‌గాంధీ పార్కులో పైన పేర్కొన్న నిర్దేశిత ప్రదేశములలో శ్రీ పి అన్నారావు అను పెట్టుబడిదారుడు వారి స్వంత పెట్టుబడితో నగరపాలక సంస్థ యింజినీరింగ్ ఉద్యానవన శాఖ మరియే యితర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయుటకు మరియు సదరు ఎమ్యూజ్‌మెంట్ అయిటమ్స్‌ను వారే తొమ్మిది సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు నగరపాలకసంస్థకు పైన పేర్కొన్నవిధముగా లీజు మొత్తము చెల్లించుటకు అంగీకరించియున్నారు.

సదరు లీజుదారులు అంగీకార లేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట ఏడు రోజులలో స్థలమును స్వాధీనము చేసుకొని పై పట్టికలో నిర్దేశించిన కాల వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తిచేయవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా లీజు మొత్తము పై ఆరు నెలల అద్దె (అర్ధ సంవత్సరం) సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును. సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజుకాలము పూర్తి అగునంతవరకు నగరపాలక సంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండిషనులు మరియు సక్రమ నిర్వహణ ననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును.

పైన పేర్కొనిన పెట్టుబడిదారుడు వారి స్వంత పెట్టుబడులతో ఆయా ఆట పరికరములను ఏర్పాటు చేసుకొనుటకు ముందుగా అగ్రిమెంటు సమర్పించి ఆ ప్రకారము తొమ్మిది సంవత్సరములపాటు లీజుకిచ్చిన నిర్ధేశిత స్థలములో ఆఫీసు వారి నియమ నిబంధనల ప్రకారము ప్రతి మూడు సంవత్సరములకొకసారి 33 1/3% పెంచుతూ దీనిని కొనసాగించుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది (ఆర్.సి. హెచ్.1-120509/2013)

18/124- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లబ్బీపేట బృందావన కాలనీలోని A Block నందు 1532 చ.గ. స్థలములో గల ఆఫీసర్స్ క్వార్టర్స్ నిరుపయోగముగా వుండి ఏవిధమెన ఆదాయము లేక నివాసయోగ్యముగా లేకపోవుట వలన సదరు క్వార్టర్సు స్థానములో రెసిడెన్షియల్ అపార్టుమెంట్లను, బిల్డ్ మరియు షేర్, PPP విధానములో నిర్మించు ప్రతిపాదన ది.01-10-2007వ తేది గల జి.ఓ. ఆర్.టి.నెం.1202 నందు ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. పై స్థలములో నిర్మించబడిన మొత్తము 30 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ఫ్లాట్స్‌లో 50% నగరపాలక సంస్థకు (15 ప్లాటులు) మిగిలిన 50% బిల్డర్ స్వాధీన పరచుకొని విక్రయించుకొనే ప్రతిపాదనతో విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే అపార్టుమెంట్లు నిర్మాణము చేయుట జరిగినది.

లబ్బీపేట, బృందావన్ కాలనీలోగల బృందావన్ ఫ్లాటులలో నగరపాలక సంస్థకి చెందిన 15 ప్లాటులను విక్రయించు నిమిత్తము ప్రియాంబుల్ తయారుచేసి కౌన్సిల్ వారి ముందుంచగా ది:09-02-2015న గల కౌన్సిల్ తీర్మానము నెం.807 నందు టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా విక్రయించకుండా లీజుకు యిచ్చుటకు గల అవకాశములను పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది.

15 ప్లాట్స్‌ను విజయవాడను రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన నేపధ్యములో వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చు నిమిత్తం సదరు ప్లాట్లును రిజర్వులో ఉంచడమైనది. సదరు ప్లాటులలో 3 బెడ్ రూం ప్లాటుకు రూ.15,000/- మరియు 2 బెడ్ రూం ప్లాటుకు రూ.12,000/-లు చొప్పున నెల అద్దె నిర్ణయించుట జరిగినది. సదరు 15 ప్లాటులలో 5 ప్లాటులను వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చుట జరిగినది.

ది.22-05-2015న గల లేఖలో కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారు లబ్బీపేట, బృందావన్ కాలనీలో గల బృందావన్ ప్లాటులలో 6 ప్లాటులను కొనుగోలు చేయుటకు సిద్దముగా ఉన్నామని మరియు సదరు ప్లాటులకు రూ.4.6 కోట్లు చెల్లించుటకు అంగీకారము తెలియజేయుచూ విక్రయించవలసినదిగా కోరినందున సదరు 6 ప్లాటులను కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారికి విక్రయించు విషయములో నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-44842/2005)

19/125- గౌ ॥ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ వారు ది.14-12-2014 న నగర పర్యటనలో గౌ ॥ విజయవాడ నగర తూర్పు నియోజక వర్గ MLA గారు తూర్పు నియోజకవర్గ ప్రజలకు త్రాగుటకు శుద్ధి చేసిన కృష్ణానది నీటిని సరఫరా చేయవలసినదిగా కోరియున్నారు. అందులకు సుమారుగా రూ.52.00 కోట్లు మంజూరు చేయవలసినదిగా గౌ ॥ ముఖ్యమంత్రి వారిని కోరియున్నారు. అందుపై గౌ ॥ ముఖ్యమంత్రి వారు రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిధులు విడుదల చేయుటకు హామీ ఇచ్చియున్నారు.

ప్రస్తుతము తూర్పు నియోజక వర్గ ప్రజలకు, బోర్ బావుల నుండి మరియు ఇన్‌పిల్టరేషన్ గ్యాలరీల ద్వారా వచ్చిన మంచినీటిని సరఫరా చేయుట జరుగుచున్నది. కొన్ని ప్రాంతములో కృష్ణా నీటిని సరఫరా చేయుట జరుగుచున్నది. ఈ బోరు బావుల నీటిని త్రాగుటకు ప్రజలు ఇష్టపడుటలేదు.

అందుపై కన్సల్‌టెంట్ కు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (DPR) తయారుచేయు పనిని అప్పగించడమైనది. కన్సల్‌టెంట్ వారు రూ.52.00 కోట్లకు DPR తయారు చేసి సమర్పించటమైనది. ఈ పథకము ద్వారా రాజీవ్ పార్కు నందు 46 MLD సామర్థ్యము కలిగిన ఫిల్టరేషన్ ప్లాంట్ నిర్మించి అచ్చటి నుండి ఆ నియోజక వర్గ ప్రజలకు శుద్ధి చేసిన కృష్ణ నది నీటిని సరఫరా చేయబడును. ఈ పథకమునకు కావలసిన నిధులు రూ.52.00 కోట్లు రాష్ట ప్రభుత్వం వారి గ్రాంటుగా విడుదల చేయబడును.

రాష్ట్ర ప్రభుత్వము వారిని ఈ పథకము అమలుచేయుటకు కావలసిన పరిపాలన అనుమతి మరియు నిధులు రూ.52.00 కోట్లు గ్రాంటుగా విడుదల చేయు విషయమును కోరుచూ వ్రాసిన కౌన్సిలు ప్రియాంబులును కౌన్సిలు వారి ముందుంచడమైనది.
(TCE-117958-I / 2015)

20/126- గౌ ॥ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మత్యులు, ఆంధ్రప్రదేశ్ వారు నగరపర్యటనలో గౌ ॥ విజయవాడ నగర సెంట్రల్ నియోజక వర్గ MLA గారు సెంట్రల్ నియోజక వర్గ ప్రజలకు తగినంత మంచినీటి సరఫరా లేనందున శుద్ధి చేసిన కృష్ణానది నీటిని సరఫరా చేయవలసినదిగా కోరియున్నారు. అందులకు సుమారుగా రూ.62.00 కోట్లు మంజూరు చేయవలసినదిగా గౌ ॥ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మత్యులు వారిని కోరియున్నారు. అందుపై గౌ ॥ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మత్యులు వారు రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిధులు విడుదల చేయుటకు హామీ ఇచ్చియున్నారు.

ప్రస్తుతము సెంట్రల్ నియోజక వర్గ ప్రజలకు, శుద్ధి చేసిన కృష్ణానది మంచినీటిని సరఫరా చేయుట జరుగుచున్నది. ఈ నీరు తగినంత వత్తిడితోను, పరిమాణం లోను లభించకపోవుట వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు.

అందుపై కన్సల్‌టెంట్‌కు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (DPR) తయారుచేయు పనిని అప్పగించడమైనది. కన్సల్‌టెంట్ వారు రూ.62.00 కోట్లకు DPR తయారు చేసి సమర్పించటమైనది. ఈ పథకము ద్వారా సెంట్రల్ నియోజక వర్గ ప్రజలకు తగిన పరిమాణము మరియు వత్తిడితో శుద్ధి చేసిన కృష్ణ నది నీటిని సరఫరా చేయబడును. ఈ పథకము కావలసిన నిధులు రూ.62.00 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వారు గ్రాంటుగా విడుదల చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరడమైనది.

రాష్ట్ర ప్రభుత్వము వారిని ఈ పథకము అమలుచేయుటకు కావలసిన పరిపాలన అనుమతి మరియు నిధులు రూ.62.00 కోట్లు గ్రాంటుగా విడుదల చేయు విషయమును కోరుచూ వ్రాసిన కౌన్సిలు ప్రియాంబులును కౌన్సిలు వారి ముందుంచడమైనది.
(TCE-117958-II / 2015)

21/127- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని బుడమేరు కాలువ అభివృద్ధి పథకములో భాగముగా రాష్ట్ర ప్రభుత్వం బుడమేరు వరద నీరు ఎనికేపాడు వద్ద బుడమేరులో సులభముగా చేరుటకుగాను విజయవాడ పడమర మరియు సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గములలో అవుట్‌ఫాల్ డ్రైయిన్లు నిర్మించుటకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జి.ఓ.నెం.6, తేది 27.01.2014 న ఇరిగేషను మరియు సి.ఎ.డి. డిపార్ట్‌మెంటు చీఫ్ ఇంజనీరు, ఇరిగేషన్ వారి అంచనాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే చేపట్టుటకుగాను రూ.47.52 కోట్లు మంజూరుచేసి యున్నారు. తదుపరి ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు నగరపాలక సంస్థ అక్కౌంటుకు రూ.47.52 కోట్లు బదిలీ చేసినారు.

విజయవాడ పడమర మరియు సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గములలో బుడమేరు కాలువ అభివృద్ధి పనులు చేపట్టుటకుగాను అంచనాలు తయారు చేయవలసినదిగా కన్సల్‌టెంటు వారిని కోరడమైనది. అందుపై సదరు కన్సల్‌టెంటు వారు సమగ్ర సర్వే నిర్వహించి డిజైనులు, LS మరియు అంచనాలు తయారుచేసి ఈ దిగువ తెలుపబడిన విధముగా సమర్పించి యున్నారు.

| S. No | Name of work | Estimate value Rs. In Lakhs. |
|---|---|---|
| **I** | **Proposals in West Constituency** | |
| 1 | Construction of outfall drain on Atkinson School Road from Bypass road to Budameru drain in One Town are of Vijayawada. | 482.96 |
| 2 | Construction of Outfall drain in Iron Yard from Bypass road to Budameru drain in One Town area of Vijayawada. | 264.37 |
| 3 | Construction of Outfall drain in from Urmila Nagar to Budameru in One Town area of Vijayawada. | 180.21 |
| 4 | Construction of Outfall drain in from Kabela junction to Budameru drain in One Town area of Vijayawada. | 314.52 |
| 5 | Construction of Outfall drain in K T Road on East side from Fire Station to Nagamma Satram in One Town area of Vijayawada. | 91.06 |
| 6 | Construction of Outfall drain in K T Road on North side from Circle Office to Budameru drain in One Town area of Vijayawada. | 306.16 |
| **II** | **Proposals in Central Constituency** | |
| 7 | Construction of CC Outfall drain both sides of M.K. Baig School Road from Excell Plant Road to Existing CC Drain Under ROB. | 110.37 |
| 8 | Construction of CC Outfall drain both sides of Dabakotlu Road from Nunna Road to Existing CC Drain in Excell Plant Road. | 88.20 |
| 9 | Construction of CC Outfall drain both sides of American Hospital Road from Nunna Road to Proposed CC Drain in Excell Plant Road. | 83.08 |
| 10 | Construction of CC Out fall Drain from Desneyland Road to Existing CC Drain in Excell Plant Road. | 40.04 |
| 11 | Construction of CC Out fall Drain both sides of Nunna Road from Pipula Road Junction to NSC Bose Nagar DP Station. | 382.82 |
| 12 | Construction of CC Outfall drain from Devi Nagar 1st Cross Road along Railway Track up to 8th Cross Road proposed Sluice on Budameru. | 80.66 |
| 13 | Construction of CC Out fall Drain in Ramakrishnapuram from Fly-Over to Proposed Sluice Budameru at Devi Nagar cause way along Railway Track. | 95.60 |
| 14 | Construction of CC out fall drain both sides of LBS Nagar main Road from Flood Bank to proposed drain in Nunna Road. | 75.90 |
| 15 | Construction of CC Out fall drain both sides of prakash nagar main road from 80'-0" road to proposed drain in Nunna road. | 56.73 |
| 16 | Construction of outfall drain both sides of Rajiv Nagar main road from UDA colony main road to proposed drain along Rajiv Nagar flood bank, Flood bank to 80'-0" road, 80'-0" road to proposed drain in nunna road. | 116.85 |
| 17 | Construction of CC out fall drain both sides of AVS Reddy Road from Flood Bank to 80'-0" Road drain, 80'-0" road drain to proposed drain in nunna road. | 69.28 |
| 18 | Construction of CC Out fall drain both sides of Radha Nagar main road from Flood Bank to 80'-0" road drain, 80'-0" road drain to proposed drain in Nunna Road. | 46.46 |
| 19 | Construction of CC out fall drain both sides of UDA colony main road from Flood Bank to proposed drain along NSC bose nagar main Road. | 183.98 |
| 20 | Construction of CC out fall drain both sides of Radha Nagar 80'-0" road from Rajiv Nagar main road to NSC Bose Nagar DP Station. | 108.12 |

| | | |
|---|---|---|
| 21 | Construction of CC out fall drain from Vaddera Colony to NSC bose Nagar DP Station along Flood Bank. | 179.94 |
| 22 | Construction of CC Out fall drain both sides of NSC Bose nagar main Road from Existing Flood Bank to DP Station. | 327.22 |
| 23 | Construction of CC Out fall drain to Feeder Road from Vambay colony 'A' Block to Existing Drain in Desney land Road. | 13.76 |
| 24 | Construction of CC Out fall drain from Basava Taraka Nagar to Budameru Bridge along Railway Track. | 65.20 |
| 25 | Construction of CC Out fall drain from New RR peta Railway Track to Budameru (Balance Portion) in 52nd Division. | 89.38 |
| 26 | Improvement of existing outer Budameru Flood Bank from Pipula Road junction to NSC Bose Nagar DP Station along LBS Nagar, Sundaraiah Nagar, Vaddera Colony, Old Rajiv Nagar, UDA Colony and NSC Bose Nagar. | 75.01 |

పైన ఉదహరించిన పనులు త్వరితముగా పూర్తి చేయుటకు ఈ కార్యాలయము తేది.07-07-2015 న టెండర్లు పిలుచుట జరిగినది. రైల్వే వారికి, వారి స్థలములో కన్వెక్టెడ్ డ్రైయిన్ల నిర్మాణము కొరకు ఈ గ్రాంట్ నుండి రూ.7.77 కోట్లు చెల్లించడమైనది. ఈ విషయము సమాచారము నిమిత్తము కౌన్సిలువారి ముందుంచడమైనది.
(ఆర్.సి..సి.ఇ.130078 / 2015)

**శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

22/128- విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.25-11-1993నకు (212 జి.ఓ.లో నిర్ణయించబడిన కట్-ఆఫ్-డేట్ ప్రకారంగా) ముందుగా అనగా 23 సం.ముల పైబడి వివిధ క్యాటగిరీలలో, వివిధ అర్హతలు కల్గియుండి 200 మంది టైమ్ స్కేల్ యన్.యం.ఆర్లుగా పనిచేయుచూ నేటికీ రెగ్యులరైజ్ కాకుండా కొనసాగుచున్నారు. వీరిలో చాలా మంది చనిపోవుట జరుగుచున్నది. చనిపోయిన వారికి మట్టి ఖర్చులు చెల్లించుటగానీ, వారి కుటుంబ సభ్యులకు ఏ విధమైన జీవనాధారము కలుగజేయుట గానీ, ఎక్స్‌గ్రేషియా గానీ చెల్లించుట జరుగలేదు. కానీ కౌన్సిల్ తీర్మానముల నెంబర్లు: (1) 82, తేది: 4-8-2011; (2) 96, తేది: 03-11-2011; (3) 128, తేది: 12-6-2012; (4) 229, తేది: 20-12-2013 లందు డ్వాక్రా / సి.యం.ఇ.వై., గ్రూపు వర్కర్లు చనిపోయినపుడు మట్టి ఖర్చులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయుట మరియు కుటుంబ సభ్యులకు ఉద్యోగములను కూడా కల్పించుట జరిగినది.

కావున, పైన తెల్పిన కౌన్సిల్ తీర్మానములను పరిగణనలోనికి తీసుకొంటూ, 10th PRC Report లో కూడా NMRs. ను రెగ్యులరైజ్ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుట జరిగినది మరియు G.O.Rt. No.366, తేది: 17-04-1982 ప్రకారము వి.యం.సి. కమీషనర్ గారికి జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ వరకు నియామకముచేయు అధికారము వున్నది. పై తెల్పిన పి.ఆర్.సి. రిపోర్టును, జి.ఓ. ప్రకారము కమీషనర్ గారికి గల అధికారమును మరియు పై తెల్పిన కౌన్సిల్ తీర్మానములను పరిగణనలోనికి తీసుకొనుచూ, ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయుటకు మరియు కుటుంబ సభ్యులకు ఉద్యోగములను కల్పించుటకు ప్రభుత్వ అనుమతి అవసరములేదనియూ, ఈ కార్పోరేషన్‌కు టైమ్ స్కేల్ ఎన్.యం.ఆర్స్., చేసిన సేవలను పరిగణనలోనికి తీసుకొంటూ, ది.25-11-1993నకు ముందుగా నియమింపబడి, 5 సం.ములు పూర్తిచేసి, ఆ తదుపరి చనిపోయిన ప్రతి NMRs. / టైమ్ స్కేల్ యన్.యం.ఆర్స్. యొక్క కుటుంబ సభ్యులకు ఉద్యోగము కల్పించవలసినదిగాను, వారి కుటుంబములకు JNNURM స్కీమ్ క్రింద యిళ్ళను కేటాయించవలసినదిగాను మరియు ఎక్స్‌గ్రేషియాగా రూ.1,00,000/-లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (పై తెల్పిన తీర్మానముల కాపీలు జత చేయడమైనది).
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.49, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

23/129- విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న పర్మినెంట్ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల వయో పరిమితి ఆధారంగా ఉద్యోగ విరమణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జరుపబడుచున్నది. ఈ విధానాలనే విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మినిమమ్ టైమ్ స్కేలు NMR కార్మికులకు కూడా వర్తింప చేయుచూ ఉద్యోగ పదవీ విరమణ అమలుజరుపబడుచున్నది. మినిమమ్ టైమ్ స్కేలు, ఎన్.యం.ఆర్. కార్మికులు వయో పరిమితి ఉద్యోగ విరమణకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు రికార్డు చేయబడలేదు. కాని ఉద్యోగ పదవీ విరమణ అమలుజరుపబడుచున్నది. రాష్ట్ర ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగ కార్మికులు, ఉపాధ్యాయులకు వర్తింపబడుచున్న ప్రయోజనకరమైన వివిధ ప్రభుత్వ ఉత్తర్వులు అన్నింటినీ అమలుజరపడంలో లోపం జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మినిమమ్ టైమ్ స్కేలు ఎన్.ఎం.ఆర్. కార్మికులుగా ఉద్యోగ వయోపరిమితి రిటైర్‌మెంట్ జరుపబడక ముందు ఉద్యోగ విధి నిర్వహణలో కొనసాగుతూ మరణిస్తున్న వారి కుటుంబ వారసులకు పర్మినెంట్ ఉద్యోగ కార్మికులకు వర్తింపబడుచున్న కారుణ్య నియామకం (Compassionate Appointment) రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మరణించి మినిమమ్ టైమ్ స్కేలు ఎన్.యం.ఆర్. కార్మికుల వారసుల కుటుంబ సభ్యులకు కూడా ఉపాధి కల్పిస్తూ ఉత్తర్వులు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.53, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

**స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ జి.వి.నరసింహారావు, శ్రీమతి గుర్రం కనకదుర్గ, శ్రీ ఆత్కూరి రవికుమార్ మరియు శ్రీ నెలిబండ్ల బాలస్వామి గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన (సెక్షన్-88కె ననుసరించి ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన):-**

24/130- కృష్ణా డిస్ట్రిక్ట్ బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ వారు దండమూడి రాజగోపాలరావు మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం లోపలి భాగంలో గల సౌత్ బ్లాక్ మొదటి అంతస్తు నందు సౌత్ వెస్ట్ కార్నర్ గదిని అప్పటి కమీషనర్లు అయిన శ్రీ రవిబాబు మరియు హరికిరణ్ గార్ల మౌఖిక అనుమతితో జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణకై దాదాపు రూ.1.5 లక్షల సొంత నిధులతో కార్యాలయమును ఏర్పాటు చేసుకోవటమైనది.

జిల్లాలో బ్యాడ్‌మింటన్ క్రీడ విస్తరణకై మరిన్ని టోర్నమెంట్లు, కోచింగ్ క్యాంపులు నిర్వహణ కోసం పూర్తి స్థాయి కార్యాలయమును జిల్లా బ్యాడ్‌మింటన్ సంఘము ఏర్పాటు చేసుకోగోరుచున్నది. దీనికోసమై తన సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్నటువంటి కార్యాలయ గదిని పూర్తి స్థాయిలో పర్మినెంట్‌గా అసోసియేషన్‌కు కేటాయించవలెనని ప్రతిపాదించుచున్నాము. కార్యాలయ నిర్వహణకు అగు విద్యుత్ బిల్లు మరియు ఇతర మెయింటనెన్స్ ఛార్జీలను కూడా ప్రతి నెల కార్పొరేషన్ వారికి చెల్లించుటకు అసోసియేషన్ సిద్ధముగా వున్నది.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.103, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది)

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

25/131- మరుపిళ్ళ బాలరాజు జ్యూస్ వ్యాపారం చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మరియు గాంధీ కో-ఆపరేటివ్ బ్యాంకులో లోన్ తీసుకొని రాజీవ్ శర్మ నగర్‌లోని అంబేద్కర్ నగర్‌లో 100 గజముల స్థలములో మూడు అంతస్తుల భవనము నిర్మించుకొని యున్నారు. అతని భవనములో అద్దెకు వుంటున్న వారి గదిలో గ్యాస్ సిలెండర్ పేలి అతని బిల్డింగ్ పూర్తిగా ధ్వంసమైనది. అతనికి వై.ఎస్.ఆర్. కాలనీలో ఒక ప్లాటును ఎలాట్ చేయవలసినదిగా కోరుట

గురించి.
(ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.21, తేది: 26-03-2015 నందు 'కమిటీ ఆ స్థలమునకు వెళ్ళి అర్జీదారుని యొక్క పరిస్థితిని సంపూర్ణంగా పరిశీలించిన తదుపరి నిర్ణయించవలసినదిగా ప్రస్తుతానికి వాయిదా వేయడమైనది' మరియు 'తేది:18-5-2015న జరిగిన ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.35 నందు కౌన్సిల్ వారి ముందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు').

**శ్రీమతి నాగోతి నాగమణి, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

26/132- 31 వ డివిజను గుజ్జారి ఎల్లారావు మార్కెట్ షాపులు పూర్తిగా పాడయిపోయి వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు పాడయిపోయి మురుగు కాలువలు నిలిచిపోయి దుర్గంధము వ్యాపిస్తూ ఉన్నది. షాపుల యందు పై కప్పు రేకులు పూర్తిగా పాడయిపోయి వాన వస్తే నీరు లోపలికి ప్రవేశించుచున్నది. షాపుల ప్లాస్టింగును పందికొక్కులు పూర్తిగా రంధ్రములు చేయుటవలన ఫ్లోరింగు గుంటలు పడిపోయినది. కావున తమరు పై విషయములను పరిశీలించి గుజ్జారి ఎల్లారావు మార్కెట్టుని అభివృద్ధి పరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

27/133- 31వ డివిజన్‌లోని కె.ఎల్.రావు నగర్‌లో జములాంబ గుడి రోడ్డులో 6, 7, 8, 9వ లైన్లు చిన్నపాటి వర్షానికే అడుగున్నర లోతు నీరు నిలిచిపోయినపుడు ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. చిన్న చర్చి రోడ్డులో 3, 4, 5, 6, 7వ లైన్లు కూడా చిన్నపాటి వర్షానికే అడుగున్నర లోతు నీరు నిలిచిపోవుచున్నది. కావున పై తెలిపిన విషయములు పరిశీలించి కె.ఎల్.రావు నగర్ వీధులలో రోడ్డులను ఎత్తు పెంచి అభివృద్ధిపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

28/134- నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్సులు లీజుకు యివ్వటం జరుగుతున్నది. ఏ సంవత్సరము లీజుకు యిచ్చినదీ ఎంత అద్దెకు యిచ్చినదీ నగరపాలక సంస్థ నియమ నిబంధనలననుసరించి లీజు తీసుకున్న వారితో రిజిష్టరు అగ్రిమెంటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ సిద్దెం నాగేంద్రరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

29/135- నగరపాలక సంస్థలో రాష్ట్ర ప్రభుత్వపరంగా మంజూరై అనేక పోస్టులు ఖాళీగా ఉండి, ఇన్‌ఛార్జిల ద్వారా సదరు పోస్టులు నిర్వహించబడుచున్నవి. యిందువలన పాలనా వ్యవస్థ కుంటుపడుతున్నది. కావున తక్షణమే వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

30/136- రాష్ట్ర రాజధానిగా ప్రకటితమైన నేపథ్యంలో విజయవాడ నగరం "హరిత నగరం"గా మార్పు చెందవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. యిందులో భాగంగా ప్రతి ఏటా వర్షాకాల ప్రారంభం నుండి మరలా వేసవికాలం వచ్చే లోపు షుమారు 1 లక్ష మొక్కలు తక్కువ కాకుండా నాటవలసి ఉన్నది. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లు, వ్యాపార, వాణిజ్య, విద్యాలయాలు మరియు ప్రముఖుల భాగస్వామ్యంతో ప్రతి ఏటా 1 లక్ష మొక్కలు నాటుటకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుటకు ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

31/137- విజయవాడ నగరానికి అతి చేరువలో రాజధాని ఏర్పాటు చేపట్టడం వలన యిటీవల కాలంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఏర్పడుచున్నవి. నగర ప్రజలు ట్రాఫిక్ యిబ్బందులకు గురి కాకుండా ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచుటకు నగరంలోని ప్రధానమైన మహాత్మాగాంధీ రోడ్డు, కారల్ మార్క్స్ రోడ్డు, నేషనల్ హైవే రోడ్లకు అనుసంధానంగా ఉన్న వివిధ కాలనీల సైడు రోడ్లను ప్రధాన రహదార్లకు కలుపుతూ అవసరమైన చోట్ల బందరు, ఏలూరు, రైవస్ కాలువలపై బ్రిడ్జిల నిర్మాణము, నేషనల్ హైవే రోడ్లపై ఫుట్ బ్రిడ్జిలు, సబ్ వేల నిర్మాణమునకు తగు నిధులు కేటాయించి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

32/138- విజయవాడ నగరంలో 2014 మరియు 2015 సంవత్సరాలలో 2 సార్లు నిర్వహించబడిన జన్మభూమి కార్యక్రమాల సందర్భముగా సమస్యలపై నగర ప్రజలు యిచ్చిన వివిధ సంక్షేమ పథకాల అర్జీలు కార్పోరేటర్ల ద్వారా స్వీకరించిన అర్జీలు పరిష్కరించుటకు వెంటనే అర్జీలను విభాగాల వారీగా కంప్యూటరీకరించి సమస్యల పరిష్కారానికై అవసరమైన చర్యలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకమైన జన్మభూమి గ్రాంటు రాబట్టుటకు తగు ప్రణాళికలు వెంటనే చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

33/139- విజయవాడ నగరంలో వివిధ డివిజన్లలో పల్లపు ప్రాంతాలు, ప్రధానమైన రోడ్లు జలమయమునకు గురి కాకుండా మురుగు కాల్వల నిర్మాణము చేపట్టాలని, ముంపు నివారణకు అవసరమైన ప్రాంతాలలో కల్వర్టులు, అవుట్ ఫాల్ డయిన్ల నిర్మాణం కొరకు రూపొందించిన ప్రణాళికల ప్రకారం నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుటకు డ్రయిన్ల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే కేటాయించి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

34/140- విజయవాడ నగరంలోని 16 కొండ ప్రాంతాలలో సంబంధం ఉన్న డివిజన్లలో వర్షా కాలంలో తరచు కొండరాళ్ళు పడుటవలన ఏర్పడుచున్న ప్రమాదాలు, వర్షాలకు రిటైనింగ్ వాల్సు లేక పడిపోవునట్లున్న ఇళ్ళను గుర్తించి ప్రమాదాల నివారణకు రాళ్లు, చెట్ల తొలగింపు చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి తగు ప్రణాళికలు నగరపాలక సంస్థ అధికారులు రూపొందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

35/141- విజయవాడ నగరంలో పారిశుద్ధ్యం లోపాలు సవరించి మెరుగుపర్చాలని, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ అంటు వ్యాధుల నివారణ చర్యలు మరియు దోమల నిర్మూలనకు ముందస్తు చర్యలు గైకొనుటకు నగరపాలక సంస్థ అధికారులు కృషి చేయాలని, తగు ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

36/142- విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించుట, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచుటకు విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు సంబంధించిన నివేదికను ఢిల్లీ మెట్రో రైలు కార్పోరేషన్ (DMRC) వారు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వమునకు సమర్పించగా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించినది. దానికి సంబంధించిన ధృవీకరణ అంగీకార పత్రం అందగానే DMRC వారు పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తున్నారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణ నివేదికలో పొందుపరచబడిన నియమనిబంధనలు, మెట్రోరైలు నిర్మాణ రూటు, ఆర్థిక వనరులు సమీకరణ, అంచనా వ్యయం వివరాలు, కొత్తగా ఏర్పడే వివిధ రకాల ట్రాఫిక్ తదితర సమస్యలు, ప్రజల

యిబ్బందులు, ప్రజలపై పడు భారాలు తదితర పూర్తి విషయాలు నివేదికలోని అంశాలపై క్షుణ్ణంగా చర్చించుటకు అవసరమైన అవగాహన కల్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

37/143- విజయవాడ నగరంలో అనేక డివిజన్లలో విద్యుత్తు హైటెన్షన్ వైర్లు నివాసగృహాలకు అతి చేరువలో క్రిందకు వేలాడుతూ పలు ప్రమాదాలకు నిలయంగా ఉన్నవి. దీనివలన ఎప్పుడైనా ప్రమాదాలు జరగవచ్చు.

కావున నివాసగృహాల వద్ద క్రిందకు వేలాడుతూ ఉన్న విద్యుత్తు హైటెన్షను వైర్లు వెంటనే తొలగించి ప్రమాదాలు జరగనంత ఎత్తులో ఏర్పాటు చేయవలసినదిగా తగు చర్యలు చేపట్టాలని కోరతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

38/144- విజయవాడ నగరపరిధిలో జన ఆవాసాలు, స్కూల్స్, హాస్పిటల్స్ ఉన్న ఏరియాల్లో ఏర్పాటు చేసిన సెల్ టవర్స్ వెంటనే రిమూవ్ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

39/145- నగరపాలక సంస్థకు సంబంధించిన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు యిటీవల బాపు-రమణల విగ్రహ ఆవిష్కరణకు అనుమతి యివ్వడం జరిగింది. అందుకు చాలా సంతోషం. అయితే గతంలో సావిత్రి సాంస్కృతిక కళాపీఠం వారు 2012 లో ప్రముఖ హాస్యనటులు శ్రీ రాజబాబు గారి విగ్రహ ఆవిష్కరణ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో చేయుటకు అనుమతిని కోరినపుడు అప్పటి విధానాలను బట్టి తిరస్కరించడమైనది. యిప్పుడు అవకాశమున్నది కనుక పునఃపరిశీలన చేసి అనుమతి యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

40/146- నగరంలోని మహిళా స్వయం సహాయక సంఘాల వారు బ్యాంకుల నుంచి తీసుకున్నటువంటి ఋణాల తాలుకా వడ్డీ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా విజయవాడ నగర కౌన్సిల్ ద్వారా ప్రతిపాదన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

41/147- విజయవాడ నగరంలో చేపట్టేటువంటి C.C. రోడ్లు, డ్రయిన్లు, రూ.10,00,000/- ల వరకు ఉన్న పనులను మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

42/148- విజయవాడ నగరానికి కేంద్రప్రభుత్వం వారు (Stream Water) వర్షపునీరు పారుదల కొరకు యిచ్చినటువంటి గ్రాంటుసొమ్ముతో అండర్ గ్రౌండు డ్రైనేజి (U.G.D.) పూర్తి అయినటువంటి అన్ని ప్రాంతాలలో తక్షణం కొత్త డ్రయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

43/149- విజయవాడ నగరంలోని నివాసితులకు కనీస అవసరాలు అయిన పారిశుధ్యము, మంచినీరు, మురుగునీరు పారుదల (U.G.D) వీధిలైట్ల సౌకర్యాలు సక్రమముగా అమలుపరిచే విధంగా తగుచర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

44/150- కృష్ణలంక 15వ డివిజన్ నందు శాంపిల్ బిల్డింగ్స్ ఆవరణలో 2009వ సం.లో కీ.శే.వంగవీటి మోహనరంగా నగరపాలక సంస్థ ప్రసూతి వైద్యశాల ప్రారంభించబడి కొంతకాలముపాటు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి వైద్యంతోపాటు ఆరోగ్యసేవలు అందించుట జరిగినది. కానీ ఈ ప్రసూతి కేంద్రం కొన్ని అనివార్య కారణములవలన కొద్ది నెలలపాటే పనిచేసినది. ప్రస్తుతము ఇప్పుడు ఈ కేంద్రం ఖాళీగా ఉన్నది. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గౌ. శ్రీ గద్దె రామమోహన్ గారి సూచన మేరకు NUHM లో భాగం గానీ, లేదా యితర సేవా సంస్థల ద్వారా గానీ ఈ ప్రసూతి కేంద్రమును పున:ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ మెంబరు గారి ప్రతిపాదన:-**

45/151- నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నగరానికి అతి చేరువలో ఉన్న విజయవాడ ప్రకాశం బ్యారేజి ఎగువన పర్యాటకానికి మణిద్వీపంలాంటి భవానీద్వీపమును అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయవలసియున్నది. రాష్ట్ర విభజనకు ముందు AP రాష్ట్ర పర్యాటక శాఖ వారు భవానీ ద్వీపం అభివృద్ధికై పలు ప్రణాళికలు రూపొందించినారు. కానీ ఆ ప్రణాళికలు కార్యరూపం దాల్చబడలేదు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రరాజధాని పరిపాలనా యంత్రాంగం మొత్తం విజయవాడ పరిసర ప్రాంతాలలో కేంద్రీకరించి పనిచేయడం వలన AP పర్యాటక శాఖ వారు రూపొందించిన పలు అభివృద్ధి ప్రణాళికల ద్వారా భవానీ ద్వీపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టాలని AP పర్యాటక శాఖ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి నాగోతి నాగమణి, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

46/152- 31వ డివిజన్‌లో కె.టి.రోడ్డులో రెండు వైపుల డ్రైను వెడల్పు తక్కువగా ఉండుట వలన కొండలపై నుండి వర్షపు నీరు ఎక్కువగా వస్తున్నందువల్ల డ్రైన్లు సరిపోక రోడ్డు 2 అడుగుల నీరుతో నిలిచిపోవుచున్నది. కావున తమరు పై విషయములను పరిశీలించి కె.టి.రోడ్డు మెయిన్‌రోడ్డులో చిట్టినగర్ అమ్మవారి గుడి నుండి కలరా హాస్పిటల్ వరకు రెండు వైపులా డ్రైను వెడల్పు పెంచి అవుట్‌ఫాల్ డ్రైను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కొరికాని అనురాధ, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

47/153- 32వ డివిజన్ సాదు జాన్ వీధి కొండ భాగమున ప్రజలు మంచినీటి గురించి యిబ్బంది పడుచున్నారు. కొండ పై భాగమున వాటర్ ట్యాంక్ నిర్మించుట వలన కటికల మస్తాన్ వీధి, వలి వీధి, 31వ డివిజన్, 33వ డివిజన్, 29వ డివిజన్ ప్రజలకు ప్రయోజనం కలుగును. కావున కమీషనర్‌గారు సహృదయముతో దీనికి అనుమతి యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

48/154- వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ ఫస్ట్ ఫ్లోర్‌లో 186 షాపులు కలవు. గత 5 సం.ల నుండి షాపుల లీజుదారులు కొన్ని షాపులను వేరొకరికి అమ్మకాలు జరిపారు. చేయి మార్పిడి వలన కార్పోరేషన్‌కు ఆదాయం సమకూరుతుంది. కానీ అధికారులు పేరు మార్పిడి విధానం అమలు చేయకపోవడం వలన కార్పోరేషన్‌కు నష్టం వస్తుంది. దీనిపై అధికారులు వెంటనే స్పందించి పేరు మార్పిడిని వెంటనే అమలు చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

49/155- విజయవాడ నగరం నవ్యాంధ్ర రాజధానికి అతి చేరువలో ఉన్నది. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగమునకు సంబంధించిన పూర్తి డిపార్టుమెంట్లు కూడా విజయవాడ నగరమునకు చేరువలో ఏర్పాటు చేయబడుచున్నవి. నగరంలో వివిధ రకాల ఉద్యోగ, అధికారుల నివాసాలు, నగరంలో ప్రముఖ వాణిజ్య, వ్యాపారవేత్తల కుటుంబాల సంఖ్య కూడా పెరుగుతున్నది. ప్రస్తుతం ఆరోగ్యరీత్యా చేపట్టాల్సిన ప్రజల అవసరాలు గమనించి నగరంలో మహిళా జిమ్ సెంటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేపట్టాల్సి ఉన్నది.

కావున నగరంలో ఉన్న ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి నగరపాలక సంస్థ ద్వారా మహిళా జిమ్‌లు ప్రత్యేకంగా 3 నియోజక వర్గాలలో కూడా ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

50/156- 37వ డివిజన్ గొల్లపాలెంగట్టు, మహంతిపురం తదితర ప్రాంతాలలో నిరుపేద ప్రజలు, వివిధ చేతివృత్తులపై ఆధారపడి జీవించే ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారు. యిక్కడ కుటుంబ ఫంక్షన్లు నిర్వహించుటకు కమ్యూనిటీ హాలుని నిర్మించాలని కోరుచున్నారు. 37వ డివిజన్ జెండాచెట్టు రోడ్డులో నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలం ఆక్రమణలకు గురికాకుండా ఈ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/157- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు ఆమోదించిన తీర్మానాలను ప్రాధాన్యతను బట్టి క్రమపద్ధతిలో అమలు జరుపుటకు అవసరమైన చర్యలు త్వరితగతిన చేపట్టుటకు అవసరమైన "ప్రత్యేకసెల్" ను ఏర్పాటు చేసి, తగిన ఉద్యోగ సిబ్బందిని కూడా నియమించుటకు తగుచర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

52/158- 48వ డివిజన్ పరిధిలోని (BRTS రోడ్డు) మీసాల రాజారావు బ్రిడ్జి నుండి పప్పులమిల్లు రోడ్డు చివర నున్న రైల్వేగోడను తొలగించాలని ప్రయత్నించగా సదరు రైల్వే DRM గోడను పగలకొట్టేందుకు సమ్మతించనందున ఆ ప్రాంతంలో 48వ డివిజన్ ప్రజలకు అనువుగా శుభకార్యములు చేసుకొనుటకు ఒక కల్యాణ మండపము మరియు BT Road వేయించి Street Lighting వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

53/159- 17వ డివిజన్‌లో ఉన్న కమ్యూనిటీ హాలు పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. దీని పునాదులు దెబ్బతిని 1st floor వర్షానికి కారిపోతున్నదని, దీనిని రిపేరు చేయించమని ది.9-2-2015న కౌన్సిల్‌లో ప్రతిపాదన పెట్టాను. దీని నిమిత్తం తీర్మానం మరమ్మత్తులు నిర్వహించి చుట్టూ వున్న ముళ్లపొదలు తొలగించమని ఆఫీసువారికి తీర్మానాన్ని యిచ్చారు. కానీ 6 నెలలు కావస్తున్నా యింతవరకు రిపేరు చేయించలేదు. దీన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రతిపాదనలు పెట్టడమే కానీ ఆఫీసువారు పట్టించుకోవడంలేదు. యిప్పటికైనా ఈ కమ్యూనిటీ హాలుని రిపేరు చేయించమని స్థానిక కార్పోరేటర్‌గా ప్రతిపాదించడమైనది.

54/160- 17వ డివిజన్‌లో బందరు కాలువ గట్టు మొత్తాన్ని Happy Street గా తీర్చిదిద్దమని ప్రతిపాదన. ఎందుకంటే బందరు రోడ్డు మీద ఉన్న తోపుడు బళ్లు చెత్త అంతా బందరు కాలువలో రాత్రిళ్లు పడేయటం వలన బందరు కాలువ ఒక డ్రైను లాగా తయ్యారైంది. ఈ సమస్య తగ్గాలంటే బందరు కాలువ ఒడ్డును Happy Street గా తీర్చిదిద్దితే ఈ సమస్య

తీరుతుంది. డివిజను ప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించమని స్థానికులు కోరడం జరుగుతుంది. అదే విధంగా వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు చివర ఒకే ఒక పార్కు ఉన్నది. ఈ పార్కుని డెవలప్ చెయ్యమని అనేకసార్లు ప్రతిపాదనలు, కమీషనర్ గారికి లెటర్లు పెట్టాను. దీనిలో walking track ఏర్పాటు చెయ్యమని, ఆట వస్తువులు పెట్టించమని, కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చెయ్యమని 6-8-2014 న ప్రతిపాదన పెట్టాను. యింతవరకు స్పందన లేదు. మొక్కల సంరక్షణ కొరకు మరియు అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా వుండుటకు ఒక వాచ్‌మేన్‌ని నియమించమని ప్రతిపాదన పెట్టాను. యింతవరకు అధికారులు పట్టించుకోలేదు. ఈ కౌన్సిల్ ద్వారా అయినా ఈ సమస్యకి పరిష్కారం కల్పించి ఆ పార్కుని Happy Street గా తీర్చిదిద్దమని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:</u>**

55/161- 2007వ సం.ములో బి.పి.యస్. G.O.Ms.No.901 MA, Dt.31-12-2007 స్కీము వచ్చినది. నగర ప్రజలు చాలా మంది B.P.S. కు అప్లయ్ చేశారు. వారిలో చాలా మంది 1 లేక 2 ఫ్లోర్స్, షట్టర్స్‌తో చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారున్నారు. వారి ప్లాన్స్ రెగ్యులరైజ్ చేయలేదు. డబ్బు కట్టించుకున్నారు. మరలా ఇప్పుడు 6/2015లో B.P.S. స్కీమ్ వచ్చినది. కనుక గతంలో అప్లయ్ చేసిన వారికి ప్రస్తుతము అప్లయ్ చేసిన వారికి కూడా రెగ్యులరైజ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి వీరమాచనేని లలిత, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

56/162- 19వ డివిజన్ మెట్రో ఎదురు కొండపైన 1వ లైను నుండి 7వ లైను వరకు నివసించేవారికి సరిగా నీరు రాక చాలా యిబ్బంది పడుచున్నారు. ఈ సమస్య చాలా కాలంగా ఉన్నది. కావున ఈ కొండ ప్రాంతం వారికి నీటి సమస్య లేకుండా కొండపై వాటర్ ట్యాంక్ నిర్మించవలెను. కావున ఈ సమస్యను త్వరగా పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

57/163- 19వ డివిజన్‌లోని కొన్ని రోడ్ల లెవల్స్ సరిగా లేక నీరు ఆగి పాదచారులకు, వాహనదారులకు యిబ్బందిగా ఉన్నది. జగడం వారి వీధిలోని కొంతభాగం, కర్నాటి రామ్మోహనరావు స్కూల్ ప్రక్కన, శ్రీనివాసరావు వీధి, బ్రహ్మానందరెడ్డినగర్ 4వ లైను రోడ్ల నందు ఒక లేయర్ వేసి సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:</u>**

58/164- విజయవాడ నగరములో కొన్ని ప్రాంతములలో నగరం విస్తరించి కొత్త కాలనీలుగా ఏర్పడినవి. కొన్ని చోట్ల ఇళ్ళు కొత్తగా కట్టుకొని జీవిస్తున్నారు. వారికి వీధి లైట్లు లేవు. Transco వారు కొత్త Polls కావాలంటే డబ్బులు కట్టమనుచున్నారు. వీధిలో లైట్లు కొరకు మరియు పోల్స్‌ను ఉచితముగా వేయవలయునని Transco వారిని కోరుతూ తీర్మానముచేసి పంపవలయునని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

59/165- 29వ డివిజన్ కబేళా రోడ్డు దగ్గర కోతమిషన్ ప్రక్కన 30 కుటుంబాలు నివసిస్తున్నారు. అక్కడ వారికి కరంటు స్తంభాలు వేసి లైట్లు ఏర్పాటు మరియు వాటర్ పైపులైను వేసి వాటర్ సప్లయి సదుపాయం కల్పించాలని కోరతూ ప్రతిపాదించడమైనది.

60/166- 29వ డివిజన్ కబేళా రోడ్డునకు అనుసంధానమైన మిధిలానగర్ నందు రోడ్ల వెంబడి సైడు డ్రైయిన్లు లేకపోవడం, మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున మిధిలానగర్ రోడ్ల ప్రక్క సైడు డ్రయిన్ల నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కె.దుర్గాభవాని, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

61/167- 51వ డివిజన్‌లోని అయోధ్యానగర్ మెయిన్‌రోడ్డులో నుండి ఒక చిన్న రోడ్డు మార్గము వాడుకలో లేకుండా చాలా సం.లుగా వృధాగా ఉంది. దానిలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వలన, వీధి దీపాలు కూడా లేకపోవడం వలన ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. కావున, దీనిని శుభ్రం చేసి అందరికీ ఉపయోగపడే విధంగాను మరియు కార్పోరేషన్‌వారి రీడింగ్ రూము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

62/168- విజయవాడ నగరపాలక సంస్థ 24వ డివిజన్ నుండి 23 మరియు 22వ డివిజన్ వరకు కనకదుర్గ వారధి వరకు ఉన్న ఫీడర్ రోడ్డు ప్రక్కన ఇళ్లు తొలగించుటకు సర్వే చేస్తున్నారు. దీనవలన స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు. అక్కడ ముఠా కూలీలు, నిరుపేద ప్రజలు ఎక్కువగా నివసిస్తూ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. వారి గృహాలు తొలగిస్తే ఆర్థిక నష్టానికి గురి అవుతారు.

కావున ఫీడర్ రోడ్డు ప్రక్కన నివాస గృహాలు తొలగించకుండా నివారించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

63/169- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్వర్గపురి క్రిమిటోరియం వద్ద కట్టెలతో శవ దహనం చేయు ప్లాటుఫారముల దగ్గర ల్యాండింగ్ పూర్తిగా పాడైనది. నీటికుండతో నడుచువారు పలు ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున శవ దహనం చేయు ప్లాట్‌ఫారముల చుట్టూ ఉన్న ల్యాండింగ్‌ను సిమెంట్ ఫ్లోరింగ్ (CC) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

64/170- 24వ డివిజన్ నందు ఉన్న ప్రతి వీధి సైడు డ్రైయిన్లు చాలా లోతుగా ఉండి మురుగునీరు నిల్వ ఉంటున్నది. దీనవలన ప్రజలు తీవ్ర అసౌకర్యమునకు గురి అవుతూ దోమల సమస్యలతో బాధ పడుచున్నారు.

కావున 24వ డివిజన్‌లోని అన్ని వీధులలో ఉన్న సైడు డ్రైయిన్లు రైజింగ్ చేసి రిపేర్లు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

65/171- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, స్ట్రీట్ లైటింగ్, కంప్యూటర్ తదితర విభాగాలలో పనిచేస్తున్న స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వ వేతవ సవరణ ఒప్పందం G.O. కు అనుగుణంగా ఆయా సాంకేతిక నైపుణ్యాల ఆధారంగా వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

66/172- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డ్వాక్రా, CMEY కార్మికుల వేతనాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంటు కార్మికులకు వేతన సవరణ చేసిన 10వ వేతన సవరణ నివేదికకు అనుగుణంగా ఈ కార్మికుల వేతనాలు సవరించి నెలకు రూ.15,432/- అమలు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వం తగుచర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

67/173- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అనేక రోడ్లు వర్షాలకి పూర్తిగా పాడైనవి. నగర ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుచున్నారు. నగరంలో పాడైన అన్ని రోడ్లను యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేపట్టుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

68/174- నవజీవన్ బాలభవన్ (అనాధ పిల్లల సంరక్షణ సంస్థ) విజయవాడ నగరపాలక సంస్థ వారి సహకారంతో 25 సం.లు పూర్తి చేసుకున్న సందర్భముగా ఏలూరు లాకులు సర్కిల్ నందు నటుడు శ్రీ శోభన్‌బాబు గారి విగ్రహం వెనుక వాటర్ ఫౌంటైన్ కలదు. దాని వెనుక భాగాన 4'-0'' అడుగల స్థలము ఉన్నది. నవజీవన్ బాలభవన్ ఫౌండర్ అయినటువంటి శ్రీ డాన్‌బాస్కో గారి విగ్రహ ప్రతిష్టకు అనుమతి యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పాల ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

69/175- 18వ డివిజన్‌లో గల నెహ్రూనగర్, అంబేద్కర్ వీధి నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైప్ లైను 40 సం.ల క్రితం నిర్మించబడినటువంటిది. లైన్ పూర్తిగా పాడైపోయినందు వలన ఎన్నిసార్లు రిపేరు చేసినా ఉపయోగం లేకపోయినది. స్థానికులు బాగా ఇబ్బంది పడుచున్నారు. కావున, డ్రైనేజి లైనుని పునర్‌నిర్మించి రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

70/176- 18వ డివిజన్ నందు గల న్యూ గిరిపురంలోని ఢిల్లీ కోటమ్మ వీధి నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మించడం జరిగినది. కానీ రోడ్డు వేయనందువలన అక్కడి స్థానికులు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారు. కావున ఆ రోడ్డును నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

71/177- పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కాలంలో విజయవాడ నగరంలో పారిశుద్ధ్యం దెబ్బతినకుండా శాశ్వత సిబ్బందితో విధులు నిర్వహింపచేసిన గౌ. మేయరు గారిని, నగర కమీషనరు గారిని, కార్పోరేషను చీఫ్ మెడికల్ ఆఫీసరు హెల్త్, అసిస్టెంటు మెడికల్ ఆఫీసరు హెల్త్ లకు, ఇన్‌స్పెక్టర్లకు, సూపర్‌వైజర్లకు శానిటరీ సిబ్బందికీ, వాహన డ్రైవర్లకు ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతూ మరియు తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికులకు నెల జీతం రూ.8,300/- ల నుండి రూ.11,000/- లకు పెంచినందుకు ఆంధ్రప్రదేశ్ గౌ. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి అభినందనలు తెలుపుతూ తీర్మానించుటకు ప్రతిపాదించడమైనది.

**ది.01-06-2015న జరిగిన సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించబడిన అంశములు**

72/178- మౌలిక సదుపాయములు అనగా త్రాగు నీరు శుద్ధి చేసిన మొదలగునవి ప్రజలకు అందునట్లుగాను మరియు ఆధునిక టెక్నాలజీతో R.O. Water plants నిర్మించు విషయములో చర్యలు చేపట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

73/179- మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్లు widening చేయుటయేకాక ప్రస్తుతం వున్న ఎంక్రోచ్‌మెంట్స్ తీసివేయుచూ ప్రత్యామ్నాయముగా నివాస గృహములు ఏర్పాటు చేయుటకు చర్చించి చర్యలు చేపట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

74/180- పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ఫ్లై ఓవర్‌ల పాయింట్స్ గుర్తించి ఫ్లై ఓవర్‌ల నిర్మాణము చేయు విషయములో చర్యలు చేపట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

75/181- నూతన టెక్నాలజీ ఉపయోగించి (Solid Waste Management) ద్వారా చెత్త నుండి Electricity, Gas మొదలగునవి ఉత్పత్తి చేయుటకు చెత్త ఆధారిత పరిశ్రమలు, ప్రోత్సహిస్తూ స్థాపించవలసినదిగా, Garbage free city గా విజయవాడని తీర్చిదిద్దుటకు చర్యలు చేపట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

76/182- మన విజయవాడని Echo Green City గా Develop చేయాలి. రోడ్ల మధ్యలో గ్రీన్ బెల్ట్ మరియు పార్కులను అభివృద్ధి చేయుట ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించుటకు చర్యలు చేపట్టవలెనని కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది.

77/183- విజయవాడకు వున్న సహజ వనరులైన కృష్ణా రివర్, భవానీ ఐలాండ్, పొడవైన కాలువలు, కొండలు ఇవన్నీ కూడ మన విజయవాడ చుట్టూ వుండుట వలన రిక్రియేషన్ సదుపాయములు ఏర్పాటు చేయుట ద్వారా టూరిస్టులను ఆకర్షించుటకుగాను రిక్రియేషన్ సదుపాయములు ఏర్పాటు చేయుటకు చర్చించి తగిన చర్యలు చేపట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

78/184- ప్రస్తుతము విజయవాడ రాజధాని అయిన సందర్భములో గ్రామాల నుండి విజయవాడకు వచ్చు జనాభా పెరుగుచున్నందున ఇండస్ట్రియల్ పరంగా వలసలు వచ్చు అవకాశము వున్నందున, వలసలువచ్చు జనాభాకు కావలసిన హౌసింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కొరకు కేంద్ర ప్రభుత్వము వారి పథకాలైన Affordable Housing Schemes (Central Govt., Scheme) ప్రవేశపెట్టినట్లైయితే పెరిగే జనాభాకు తగ్గట్లుగా గృహ సదుపాయములను తక్కువ ఖర్చుతో కూడుకున్నవి కల్పించుటకు చర్యలు చేపటట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

79/185- ఆదాయము పెంచుటకు ప్రభుత్వ ఆస్తులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారము అద్దె పెంచుట, Taxes and Non-Taxes, revise చేసి పెంచుట మరియు e-Seva Centres పెంచుటకు మరియు సింగిల్ విండో సిస్టమ్ ప్రవేశపెట్టు విషయములో చర్యలు చేపటట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

80/186- మన విజయవాడ రాష్ట్ర రాజధాని అయిన సందర్భముగా ఉపాధి అవకాశములు పెరుగుటకు స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు చేపటట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

81/187- 49వ డివిజనులో పాత రాజరాజేశ్వరీపేట నందు ఎర్రకట్ట మీద టన్నెలను ఎక్స్‌పాండ్ చేస్తూ ఎర్రకట్ట మీద రెండవ వంతెన నిర్మాణము చేయుటకుగాను తగిన చర్యలు చేపటట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

82/188- నగరపాలక సంస్థ ప్రాంతంలో గల 59 డివిజన్లలో అవసరమైన చోట అనగా స్కూల్స్, ట్రాఫిక్ జంక్షన్లు, బస్ షెల్టర్ల వద్ద స్పీడు బ్రేకర్లను నిర్మించుటకు మరియు వాటికి పెయింటింగ్స్ వేయుటకు చర్యలు చేపట్టుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

83/189- 2011 సం.లో సెన్సస్ జరినవనియు మరియు మరియొకసారి ప్రత్యేకముగా అన్ని డివిజన్లలో సెన్సస్ చేయుటకు చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

84/190- నగరంలో 59 డివిజనులో కొత్త పార్కులను ఏర్పాటు చేయుటయేగాక ప్రజల సౌకర్యార్ధము మునిసిపల్ స్థలములలో మొక్కలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

85/191- 40 మరియు 41 డివిజన్ల రైల్వే ట్రాక్‌పై ఫుట్ బ్రిడ్జి వున్న ప్రాంతములలో ఒక ఫ్లై ఓవరు నిర్మిస్తే వన్‌టౌన్ చేరుటకు ప్రత్యామ్నాయముగా ఉండునని, ఈ విషయములో చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

86/192- 40వ డివిజనులో వెస్టు బుకింగ్ వద్ద షాజహాను ముసాఫిర్ ఖానా ఎదురుగా వున్న షాపుల దళారుల ఆక్రమణకు గురి అగుచున్నందున అక్కడ క్రొత్త షాపింగ్ కాంప్లెక్సు నిర్మిస్తే వాటివలన నగరాభివృద్ధికి తోడ్పడుటయేకాక కార్పొరేషన్ వారికి ఆదాయం వచ్చును. కనుక, ఈ విషయమును చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

87/193- నగరములో 59 డివిజన్ల యందు అవసరమైన చోట అంగన్‌వాడీ కేంద్రములను ఏర్పాటు చేయు విషయములో చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

88/194- మరుపిళ్ళ బాలరాజు జ్యూస్ వ్యాపారం చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మరియు గాంధీ కో-ఆపరేటివ్ బ్యాంకులో లోన్ తీసుకొని రాజీవ్ శర్మ నగర్‌లోని అంబేద్కర్ నగర్‌లో 100 గజముల స్థలములో మూడు అంతస్తుల భవనము నిర్మించుకొని యున్నారు. అతని భవనములో అద్దెకు వుంటున్న వారి గదిలో గ్యాస్ సిలెండర్ పేలి అతని బిల్డింగ్ పూర్తిగా ధ్వంసమైనది. అతనికి వై.ఎస్.ఆర్. కాలనీలో ఒక ప్లాటును ఎలాట్ చేయవలసినదిగా కోరుట గురించి. (దరఖాస్తుదారురాలు: శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబర్ గారు, వి.యం.సి.)

(ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.21, తేది: 26-03-2015 నందు 'కమిటీ ఆ స్థలమునకు వెళ్ళి అర్జీదారుని యొక్క పరిస్థితిని సంపూర్ణంగా పరిశీలించిన తదుపరి నిర్ణయించవలసినదిగా ప్రస్తుతానికి వాయిదా వేయడమైనది' )

తదుపరి ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.35, తేది: 18-5-2015 నందు సదరు విషయమును కౌన్సిల్‌వారి ముందు ఉంచవలసినదిగా తీర్మానించినారు.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) – August, 2015**

**ది.05-08-2015 బుధవారము ఉదయము గం.10.30 ని.లకు జరుగు**
**సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

**89/195-** శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారు, 37వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొయ్యా పాపారావు యింటి నుండి నూకాలమ్మ గుడి వీధి వరకు ఉన్న కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ లేకపోవడం వలన అక్కడ నివసిస్తున్న ప్రజలు వర్షాకాలం తీవ్ర భయాందోళనకు గురి అవుచున్నారు. కావున వెంటనే పై తెల్పిన ప్రాంతంలో రిటైనింగ్ వాలు నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ తీర్మానం నెం.707, తేది.09.02.2015లో ఆఫీసు రిమార్కులు కొరడమైనది. సదరు పనికి రూ.15.00 లక్షలతో అంచనాలు తయారుచేయుట జరిగినది అని తెలియచేయడమైనది. కావున కౌన్సిల్ వారికి సమాచారం కొరకు సమర్పించడమైనది.

**90/196-** విజయవాడ నగరపాలక సంస్థ పూర్వము ఒక చిహ్నము (Emblem) ఏర్పాటుచేసి యిప్పటి వరకు కొనసాగించుట జరుగుచున్నది. మరియు 2006వ సం.ములో JNNURM పథకంలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రజాభిప్రాయము సేకరించిన పిదప "The City on Fast-track" అను లోగోను కూడా ఎంపికచేసి విజయవాడ నగరపాలక సంస్థ నందు సదరు లోగోను వినియోగించుట జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని పరిధిలో వున్నందున విజయవాడ నగరపాలక సంస్థ స్థాయి పెరిగి అభివృద్దిని సూచించు విధముగా ఒక నూతన చిహ్నము (Emblem) మరియు ఒక లోగోను ప్రజాభిప్రాయము మేరకు ఎంపిక చేయుటకుగాను ఒక కమిటీని ఏర్పాటు చేయుటకుగాను మరియు సదరు ప్రతిపాదనకు అంగీకారమైనచో సదరు కమిటీలోని సభ్యులను, సూచించిన చిహ్నము మరియు లోగోను ఆమోదించుటకు కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి6-135589 / 2015 )

**91/197-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్.నెం.51, తేది.08.05.2015న మరియు జి.ఓ.యం.యస్.నెం.66, తేది.12.06.2015 న ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడమైనది. (సదరు జి.ఓ కాపీల నకళ్లను జతపరచడమైనది).

1) జూలై 1, 2013 నాటి ఫించను / కుటుంబ పింఛనును 43% ఫిట్‌మెంట్ మరియు సదరు తేదీనాటికి గల కరువు భత్యము 63.344% మొత్తము కలిపి ఫించను మరియు కుటుంబ పింఛనును సవరించి ది.01-04-2015 నుండి నగదుగా చెల్లించుట
2) మినిమమ్ పెన్షను నెలకు రూ.3350/- ల నుండి రూ.6,500/- ల చొప్పున చెల్లించుట
3) జూన్ 2, 2014 నుండి 31 మార్చి, 2015 వరకు చెల్లించబడదగు అరియర్సు చెల్లింపు విషయమై విడిగా ఉత్తర్వులు యివ్వబడుననియూ
4) కరువు భత్యము ది.01-01-2014 నుండి 5.240% చొప్పున మరియు ది.01-07-2014 నుండి 3.668% కలిపి మొత్తము 8.908% చొప్పున చెల్లించబడుట

మరియు జి.ఓ.యం.యస్.నెం.66, తేది.12.06.2015 నందు 75 సంవత్సరములు పైబడి సర్వీసు ఫించనర్లు మరియు కుటుంబ ఫించనర్లకు ఫించనుపై అదనముగా చెల్లించు ఏజ్ అలవెన్సు యధాతధముగా కొనసాగించవలసినదిగా ఆదేశించినారు.

కావున సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయుటకు మరియు విజయవాడ నగరపాలక సంస్థ నందలి ఫించనుదారులకు అమలుపరచుటకు కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్‌సి.సి11-135320/2015)

**92/198-** విజయవాడ నగరపాలక సంస్థ నందు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండు క్రింద జి.ఓ.ఆర్.టి నెం.34, తేది.08-01-2014 ద్వారా రూ.655.63 లక్షలు (విజయవాడ తూర్పు, పశ్చిమ మరియు సెంట్రల్ నియోజక వర్గాలకు) మరియు జి.ఓ.ఆర్.టి. నెం.177, తేది.10-02-2014 ద్వారా రూ.300.00 లక్షలు (విజయవాడ తూర్పు, పశ్చిమ మరియు సెంట్రల్ నియోజక వర్గాలకు) మొత్తము రూ.955.63 లక్షలు కేటాయించుట జరిగినది. సదరు నిధులతో 57 పనులు రూ.932.47 లక్షలతో చేపట్టుట

జరిగినది. అందు 18 పనులు రూ.408.49 లక్షలతో పూర్తి చేయబడినవి, 7 పనులు రూ.90.81 లక్షలతో పురోగతిలోను, 32 పనులు చేపట్టవలసి వున్నవి. ఈ దశలో ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారము 1) మెమో నెం.10636/coord/2014, dt.27-06-2014 of MA & UD (Co-ord) Dept., మరియు 2) యు.ఓ. నోటు నెం.18/Cabinet/2014, dt.01-07-2014 General Administration Cabinet Dept., A.P. Hyderabad ప్రకారము పూర్తి కాని పనులు నిలిపి వేయుట మరియు ప్రారంభం కాని పనులు ఆపి వేయుట జరిగినది.

తదుపరి ప్రభుత్వం వారికి పనులు చేపట్టుట జరిగినది అని మరియు పూర్తి అయిన పనులకు బిల్లులు చెల్లించుటకు, పురోగతిలో వున్న పనులను తిరిగి చేపట్టుటకు మరియు ప్రారంభించని పనులు చేపట్టుటకు రూ.932.47 లక్షల నిధులు విడుదల చేయవలసినదిగా గౌరవనీయులైన మేయర్ గారు మరియు కమీషనరు గారు ప్రభుత్వం వారికి నివేదించుట జరిగినది.

గౌరవనీయులైన మేయరు గారు మరియు కమీషనరు గార్ల విన్నపముల ననుసరించి ప్రభుత్వము వారి లేఖ నెం.Roc. No.2251/2015/B3, తేది.08-04-2015 ద్వారా యస్.డి.యఫ్ పనులకు సంబంధించిన పూర్తి అయిన పనులకు కాంట్రాక్టర్లకు చెల్లింపులు కార్పోరేషన్ జనరల్ ఫండ్ నుంచి చెల్లించి సదరు నిధులు విడుదల అయిన పిదప మాత్రమే వాటిని కార్పోరేషన్ నిధులకు జమచేసికొనవలెనని కమీషనరు, నగరపాలక సంస్థ వారికి సదరు లేఖ ద్వారా తెలిపియున్నారు.

సదరు లేఖను అనుసరించి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారు జనరల్ ఫండ్ నిధుల నుండి చెల్లింపులు చేయవలసినదిగా గౌరవనీయులైన మేయరు గారిని కోరియున్నారు.

కావున, ప్రభుత్వము వారు లేఖ నెం.Roc.No.2251/2015/B3, తేది.08-04-2015 ను అనుసరించి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నందు పూర్తి అయిన పనులకు సంబంధించిన చెల్లింపులు కార్పొరేషన్ వారి జనరల్ ఫండ్ నిధుల నుండి చెల్లించి తిరిగి ఆ నిధులు విడుదల అయిన పిదప కార్పొరేషన్ నిధులకు జమ చేసుకొనవలయును అని తెలిపిన ప్రభుత్వం వారి సూచనను ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.TCE-136246 / 2015)

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ డివిజన్ కార్పోరేటర్ గారి ప్రతిపాదన.</u>**

**93/199-** నగరములోని స్లమ్ స్థాయి సమాఖ్యలో ఏర్పడినటువంటి అన్ని సమాఖ్యలకు సి.ఇ.యఫ్. త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

దీనిపై కౌన్సిల్ రిజల్యూషన్ నెం.333, ది.13.11.2014 నందు ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

**<u>సమాధానము:</u>**

విజయవాడ నగరపాలక సంస్థ నందు 224 స్లమ్ సమాఖ్యలు (SLFs) ఏర్పాటు చేయబడినవి. అందులో 60 యస్.యల్.యఫ్‌లు రిజిస్ట్రేషన్ అయి ఉన్నవి. యస్.యల్.యఫ్‌లకు కమ్యూనిటీ ఎన్‌హాన్స్‌మెంట్ ఫండ్ (CEF) మంజూరు కొరకు 35 ప్రతిపాదనలు మెప్మా వారికి పంపగా వాటిలో మొదటి విడతగా ఒక్కొక్క యస్.యల్.యఫ్‌నకు రూ.50,000/-ల చొప్పున 21 యస్.యల్.యఫ్‌లకు రూ.10,50,000/- మంజూరు చేసినారు. సదరు మొత్తములను వారి సమాఖ్యల ఖాతాలకు జమ చేయడమైనది. మిగిలిన 14 SLF లకు CEF 2015-16 సం.లో మంజూరు చేయబడునని మెప్మా వారు తెల్పియున్నారు. సదరు ప్రతిపాదనలు మెప్మా వారి వద్ద పెండింగులో కలవు.

తదుపరి 2015-16 సంవత్సరములో 25 సమాఖ్యలకు గాను అర్హత కలిగిన 4 సమాఖ్యలకు C.E.F. మంజూరు కొరకు ప్రతిపాదనలు మెప్మా వారికి పంపుట జరిగినది. మిగిలిన 21 యస్.యల్.యఫ్‌ల అకౌంటులలో C.E.F మంజూరు కొరకు సమాఖ్యల అకౌంటులను తనిఖీ చేయగా సదరు అకౌంటులలో కార్పస్ ఫండ్ సరిపడినంత నిల్వలేని కారణముగా సదరు సమాఖ్యలకు C.E.F. మంజూరు చేయుటకు గాను అర్హత లేనందున కమ్యూనిటీ ఎన్‌హాన్స్‌మెంట్ ఫండ్ మంజూరు కొరకు ప్రతిపాదనలు తయారు చేయబడి యుండలేదు. మరియు సదరు సమాఖ్యలు సరిపడినంత కార్పస్‌ఫండ్ వారివారి ఖాతాల నందు నిలువవుంచునట్లుగా చర్యలు తీసుకొనవలసినదిగా సంబంధిత కమ్యూనిటీ ఆర్గనైజరు / సోషల్ వర్కర్లను ఆదేశించటము జరిగినది. వారి ఖాతా నందు సరిపడినంత కార్పస్ ఫండ్ జమ చేయబడిన అనంతరము, కమ్యూనిటీ ఎన్‌హాన్స్‌మెంట్ ఫండ్ మంజూరు కొరకు మెప్మా వారికి ప్రతిపాదనలు పంపుట జరుగును. సదరు ఆఫీసు రిమార్కులను కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.U4-128714/2015)

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

oOo

### శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:

94/200- 49వ డివిజన్‌లో పాత రాజరాజేశ్వరీపేటలో బీరువాల కంపెనీ ఎదురుగా మరియు జె.పి.అపార్టుమెంటు వెనుక భాగంలో అమరావతినగర్ సొసైటీలో 175 కుటుంబాలు నివసిస్తున్నారు. ప్రజలకి కనీస వసతులు కూడా లేవు. సైడు డ్రైయిన్లు కూడా లేవు. ప్రజలు 1000 మంది నివసిస్తుంటారు. సరైన రోడ్లు కూడా లేవు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కూడా లేవు. ప్రజల ఇళ్లల్లో చిన్నపాటి వర్షానికి చాలా లోతుగా నీళ్లు నిండిపోతున్నాయి. వర్షం నీరు బయటికి పోవటానికి అవకాశం లేదు. సొసైటీ ఏరియాలో C.C.రోడ్లు, తారు రోడ్లు మరియు కొన్నిచోట్ల కరంటు పోల్స్ కూడా లేవు. కరంటు పోల్స్ లేక చీకటి పడితే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే అధికారులు ఈ ప్రదేశాన్ని సందర్శించి వీళ్లకి రోడ్లు, సైడు డ్రైయిన్లు మరియు కరంటు పోల్స్ వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

95/201- పాత రాజరాజేశ్వరి పేటలో 49వ డివిజనులో మహంకాళమ్మ గుడి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజి వాటర్ పైకి పొంగిపోతున్నది. దీనివలన ప్రజలు చాలా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనుచున్నారు. కావున తక్షణమే ప్రజలు ఆరోగ్యం కాపాడుట కొరకు మహంకాళమ్మ గుడి చివర, మరియు రెండు రోడ్ల చివరిలో డ్రైనేజిని బాగు చేయుటకు క్లీనింగ్ మిషన్ ఇప్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

### శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:

96/202- భవానీపురం 28వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజిని క్లియర్ చేయడానికి మిషన్ లేక డివిజన్ ప్రజలు చాలా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనుచున్నారు. కావున తక్షణమే ప్రజల ఆరోగ్యమును కాపాడుట కొరకు సర్కిల్-1 కి ఒక అండర్ గ్రౌండ్ డ్రైనేజి క్లీనింగ్ యంత్రాన్ని ఇప్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

97/203- భవానీపురం 28వ డివిజన్‌లోని పి.ఆర్.కె. బిల్డింగ్ ప్రక్కన రెండు రోడ్లు, పోలీస్ కాలనీలోని అంతర్గత రోడ్లలో మరియు టెలిఫోన్ కాలనీ మరియు దర్గా ప్లాట్స్‌లో త్రాగునిరు అందించే డిస్ట్రిబ్యూషన్ పైపులైను లేకపోవుట వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున త్రాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

### శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

98/204- విజయవాడ నగరం కనకదుర్గ గుడి ఎదుట NH-5 రోడ్డు పై ఫ్లై-ఓవర్ బ్రిడ్జి నిర్మాణము చేయు సందర్భముగా కృష్ణలంక ఫీడర్ రోడ్డు ప్రక్కన నివాస గృహాలు తొలగిస్తారని తీవ్ర భయాందోళనలో అక్కడి ప్రజలు ఉన్నారు. ఫ్లై-ఓవరు బ్రిడ్జి రాజీవ్‌గాంధీ పార్కు వరకు నిర్మించుటకు ప్లాను రూపొందించుట వలన ఫీడరు రోడ్డు ప్రక్కన నివాస గృహాలకు ఎలాంటి ఆటంకం కలిగించరాదని కోరుతూ ప్రతిపాదించడమైనది.

### శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

99/205- 41వ డివిజన్ నందు గల గంటి వారి వీధి, లక్ష్మణరావు వీధి, జోసఫ్ వీధల యందు గల అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా పాడై డ్రైనేజీలు ప్రతిరోజూ బ్లాకై ఇళ్లలోనికి వెళ్లుచున్నవి. దీనివలన ప్రజలు రోగాల బారిన పడుచున్నారు, తీవ్ర అసౌకర్యానికి గురి అవుచున్నారు. రోడ్డుపై నడచు వారికి విపరీతమైన దుర్వాసన వచ్చుచున్నది. ఈ సమస్యపై మొదటి కౌన్సిల్‌లో మొదటి ప్రతిపాదన పెట్టియున్నాము; ఆమోదించినారు. కానీ

యిప్పటివరకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. కావున ఈ ప్రతిపాదనపై త్వరితగతిన పనులు ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

100/206- నగరంలో ఇటీవల భవానీపురం ఊర్మిళానగర్‌లలో విద్యుత్ షాక్‌కు గురై ఒకే కుటుంబానికి చెందిన 5 గురు చనిపోవడం చాలా బాధాకరం. కనుక యిటువంటి పరిస్థితులు మరల పునరావృతం కాకుండా నగర పరిధిలో యిళ్లను ఆనుకొని వున్న HT Lines, 11 KV Lines under Ground cabling చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

101/207- 52వ డివిజన్‌లోని ఇందిరానాయక్ నగర్, నందమూరి నగర్, సుబ్బరాజు నగర్, అరుణోదయ నగర్ ప్రాంతములలో కొన్ని రోడ్లకు వీధిలైట్లు లేక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున నూతనంగా ఈ ప్రాంతాలకు కరంటు లైను వేసి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

102/208- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట నందు కేర్ & షేర్ నగరపాలక సంస్థ స్కూలు నడుపబడుచున్నది. ఈ స్కూలుకి ప్రహారీగోడ లేనందున స్కూలు పిల్లలు బయటకి రావటము, ఆకతాయిలు స్కూలు లోపలికి వెళ్లటము వలన బాల బాలికలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. ఈ స్కూలుకి ప్రహరీ గోడ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

103/209- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట బుడమేరు ప్రక్కన మన కార్పోరేషన్ స్థలము నందు హైస్కూలు భవనం నిర్మించటము జరిగినది. ఈ స్కూలుకు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ దేవినేని వెంకట రమణ స్కూలుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

104/210- (1) 34వ డివిజన్‌లోని పితాని అప్పలస్వామి వీధి అడ్డ రోడ్డు రిటైనింగ్ వాల్ 3 అడుగులు ఎత్తు పెంచుట.

(2) పోతిన ఆదియ్య వీధి అడ్డరోడ్డు పై భాగమున షుమారుగా 18 మీటర్ల పొడవుగల రిటైనింగ్ వాల్ నిర్మాణము చేపట్టుట.

(3) మాకిన వారి వీధి మొదలుకొని పడాల వారి వీధి వరకు బ్రాహ్మణ వీధి, కె.టి.రోడ్డు అనుసంధానముగా ఉన్నటువంటి 8 వీధులకు కొంతమేరకు సిమెంటు రోడ్డు నిర్మాణము, కల్వర్టుల దగ్గర అప్రోచ్ (ఎత్తు పెంచుట) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

105/211- (1) 34వ డివిజన్‌లో "లో-ఓల్టేజి" సమస్య ఎక్కువగా ఉన్నది. ఈ సమస్య తీరాలంటే విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉంది. ఈ ఉప కేంద్రం ఏర్పాటు చేయుటకు 20 x 20 చ.మీ. స్థలము అవసరమై ఉన్నది. యిందు నిమిత్తము 38వ డివిజన్‌లో ఉన్న హనుమంతరాయ చేపల మార్కెట్టు వద్ద గల వాటర్ ట్యాంక్ సమీపంలో ఖాళీ స్థలము ఉన్నది. దానిలో కొంత భాగమును విద్యుత్ శాఖ వారికి ఉప కేంద్రం నిమిత్తము కేటాయించినచో 34వ డివిజన్‌తో పాటు 38, 32 డివిజన్ ప్రాంత ప్రజలకు "లో-ఓల్టేజి" సమస్య తీరుతుంది. కావున విద్యుత్ శాఖ వారికి కొంత స్థలము కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

(2) 34వ డివిజన్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారంలు స్కూలు పిల్లలు సైతం అందుకునే ఎత్తులో ఉన్నందున ట్రాన్స్ ఫారంల చుట్టూ సేఫ్టీ వాల్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

106/212- 21వ డివిజనులో చాలా మంది మధ్య తరగతి ప్రజలు నివాసము వుంటున్నారు. చాలా మంది సొంత ఇల్లు లేక "అద్దె ఇళ్ళ" లో ఉంటున్నారు. ఎవరైనా చనిపోతే అద్దె ఇళ్ళలో Body ని ఉంచటానికి అంత్యక్రియలు చేయటానికి చాలా యిబ్బందులు పడుచున్నారు. అలాగే ప్రధానంగా "పెద్ద కర్మ" కార్యక్రమములు చేసుకోవటానికి 15వ డివిజన్‌లో కర్మలభవన్ లేక అద్దె ఇంటి ప్రదేశములలో "ఓనర్స్" ఒప్పుకొనక చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున రైవస్ కాలవ ఒడ్డు 20, 21 డివిజన్‌లకు కలిపి "కర్మల భవన్" ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

107/213- 21వ డివిజన్‌లోని రోడ్లు, వీధులు యిరుకుగా ఉండటం వలన నిత్యం రోడ్లు ట్రాఫిక్‌తో రద్దీగా ఉండటం వలన డ్రైనేజిని శుభ్రపరిచే ఎయిర్ టెక్ మిషన్‌ను చిన్నది కొనుగోలు చేయవలెనని ప్రతిపాదించటమైనది. చిన్న ఎయిర్‌టెక్ వ్యాన్ సౌకర్యంగాను, చిన్న వీధులలో కూడా తిరుగుటకు యిబ్బంది లేకుండా సౌకర్యంగా ఉంటుందని ప్రతిపాదించడమైనది.

108/214- 21వ డివిజన్ కార్పోరేటర్‌గా నా ప్రత్యేక ప్రతిపాదన విలేకరులకు, ఎ.పి. గవర్నమెంటు ఉద్యోగస్తులకు, ఆర్.టి.సి. కార్మికులకు, హెల్త్ కార్డ్సు మంజూరు చేసినారు. ఆ విధంగా విజయవాడ అన్ని డివిజన్స్ కార్పోరేటర్స్‌కు కూడా కుటుంబ Health Cards మంజూరు చేయవలసినదిగా సగటున Per head 3 lakhs Insurance చేయించవలెనని ప్రతిపాదన. గౌరవ వేతనం కార్పోరేటర్‌కి రూ.4,000/- మాత్రమే. కావున "Health Cards" ప్రతి కార్పోరేటర్ కుటంబానికి చాలా అవసరం. కావున పై విధముగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

109/215- విజయవాడ నగరం కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో మత్స్యకారులు వారి జీవనాధారమైన చేపల వేట వృత్తిని నిర్వహిస్తూ జీవిస్తున్నారు. వారితోపాటు కడు నిరుపేద, వివిధ చేతి వృత్తుల వారు ఆ ప్రాంతంలో జీవిస్తున్నారు. కనకదుర్గా టెంపుల్ ఎదుట N.H. రోడ్డుపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, లేక వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ఆటంకం పేరుతో వారిని తొలగించుట అన్యాయం. కావున, వారికి జీవనాధారమైన ఈ ప్రాంతంలోనే నివాస గృహాలు నిర్మించి అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు గారి ప్రతిపాదన:-**

110/216- భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలిపిన అణు పితామహుడు, భారత దేశ 11వ రాష్ట్రపతి అయిన దివంగత గౌరవనీయులు శ్రీ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారికి గౌరవ సూచకముగా, వారికి విద్యార్థులపై ఉన్న ఆపేక్షకు నిదర్శనముగా ఐక్యరాజ్య సమితి వారు అక్టోబరు 15వ తేదీని "విద్యార్థుల డే" ప్రకటించడం చారిత్రాత్మకము.

అటువంటి మహనీయుని చిత్రపటాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

111/217- విజయవాడ కార్పోరేషన్‌లో B.P.S. స్కీము అమలు జరుగుచున్నది. ఈ స్కీములో నియమ నిబంధనలు కఠినతరముగా ఉన్నవి. అందువలన చాలామంది B.P.S. కు అప్లై చేయలేదు. కనుక కొన్ని మార్పులు చేయవలయునని ప్రతిపాదించుచున్నాను.

(1) B.P.S. 31-12-2014 ముందు నిర్మాణం చేసిన వారికి మాత్రమే అనుమతించారు. అలా కాకుండా 31-6-2015 ముందు నిర్మాణం చేసిన వారికి కూడా అనుమతి యివ్వాలి.

(2) B.P.S. కు కట్టు ఎమౌంటు ATM కార్డు ద్వారా అని అనుమతి. కానీ రూ.10,116/- లు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కమీషనరు గారి పేరుతో D.D. తీసి యిచ్చిన వారికి అనుమతి యివ్వాలి.

(3) B.P.S. అప్లై చేయువారు వారి ఇంటి డాక్యుమెంటును మాత్రమే పరిగణనలోనికి తీసుకొనాలి.

(4) 2007వ సం.లో B.P.S. పెండింగ్ ఉన్నవారికి ప్రస్తుతం B.P.S. వర్తించే విధంగా అనుమతి యివ్వాలి.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

112/218- 2016వ సంవత్సరములో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన కృష్ణా పుష్కరాల సందర్భముగా విజయవాడ నగరంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నివారించుటకు కనకదుర్గ గుడి వద్ద ఫ్లై-ఓవర్ మరియు బెంజి సర్కిల్ వద్ద స్క్యూ బ్రిడ్జి నుండి రమేష్‌బాబు హాస్పటల్ వరకు ఫ్లై-ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన కృష్ణా పుష్కరాలకు ముందుగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

113/219- 15వ డివిజన్‌లో స్ట్రీట్ లైటింగ్ పరిస్థితి చాలా దారణమైన పరిస్థితిలో ఉన్నది. సత్వరమే డివిజన్ మొత్తం లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

114/220- మొట్టమొదటి కౌన్సిల్‌లో పెంచిన 7 శాతం నీటి ఛార్జీలను తగ్గించాలని ప్రజలపై పన్ను భారాలు వేయకూడదని చేసినటువంటి తీర్మానం ప్రభుత్వానికి రాయడం జరిగింది. కాని యింత వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సమాధానం రాలేదు. కనుక ప్రజలను దృష్టిలో ఉంచుకుని పన్ను భారాలు వేయకూడదని ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లికార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

115/221- గాంధీ మహాత్ముడి నోటి గుండా మహాత్మా అని పిలిపించుకున్న పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాలపట్ల నిలచి, పార్లమెంట్‌లోను, ఆంధ్రప్రదేశ్‌లోని అనేక నగరాలలో మహాత్మ "జ్యోతిరావ్ పూలే" గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసియున్నారు. కనుక రాజధాని నగరంలో విజయవాడలో మహాత్మ "జ్యోతిరావ్ పూలే" విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలాన్ని సూచించిన యెడల "రాష్ట్ర బి.సి. జన సభ" నాయకులు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అయ్యే ఖర్చు భరించుటకు సిద్ధంగా వున్నారు. కనుక అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

116/222- విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మినిమమ్ టైమ్ స్కేలు ఉద్యోగులు కేవలం షుమారు 200 మంది మాత్రమే ఉన్నారు. వారు ఉద్యోగ పదవీ విరమణ చేసినా, విధులు నిర్వహిస్తూ అనారోగ్యమునకు గుర్తైనా ఎలాంటి ఆర్థిక సదుపాయం కల్పించబడుట లేదు. అనగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఉద్యోగుల భవిష్య నిధి (EPF), ఉద్యోగ ఆరోగ్య భీమా (ESI) పథకాలు వర్తింపబడుట లేదు. దీనివలన నగరపాలక సంస్థలో 25 సం.ల సర్వీసు పూర్తి చేయబడి ఉద్యోగ వయోపరిమితి ప్రకారం విరమణ చేసినా, అనారోగ్యమునకు గుర్తైనా ప్రభుత్వం నుండి ఒక్క పైసా కూడా ఆర్థిక సహాయం పొందకుండా వృద్ధాప్యంలో తీవ్ర యిబ్బందులకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఉద్యోగుల సంక్షేమం కొరకు ప్రభుత్వముచే ప్రవేశపెట్టబడిన ఈ పథకాలు EPF, ESI సదుపాయాలు డ్వాక్వా, CMEY, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు వర్తింపబడుతూ కేవలం మినిమమ్ టైమ్ స్కేలు ఉద్యోగులకు మాత్రమే వర్తింపబడకపోవడం అన్యాయం. కావున వృద్ధాప్య అవసరాలకు ఉపయుక్తంగా ఉండేందుకు మినిమమ్ టైమ్ స్కేలు ఉద్యోగులకు EPF, ESI సదుపాయాలు కల్పించుటకు వారి వేతనాల నుండి మినహాయించుటకు చర్యలు చేపట్టి ఈ పథకాలు అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

117/223- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అభివృద్ధి పనులలో స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్స్ (SDF) ద్వారా పూర్తి చేయబడిన పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించబడాలని ఏ.పి. రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు మెమో నెం.166/Budget/2015-1, తేది: 6-2-2015 ప్రకారం నగరపాలక సంస్థ సాధారణ ఫండ్స్ నుండి చెల్లించుటకు నగరపాలక సంస్థ అభివృద్ధిలో కాంట్రాక్టర్లను ప్రోత్సహించుటకు తగు కృషి చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

118/224-(1) 36వ డివిజన్‌లో రూపా బార్ (వించిపేట) ఎదురుగా గల కూల్చివేసిన దొడ్ల స్థలం ఖాళీగా ఉన్నది. డివిజన్ నడిబొడ్డులో అతి పెద్దదైన ఈ స్థలంలో డివిజన్ ప్రజలందరికీ ఉపయోగపడేలా "రైతు బజారు" ను ఏర్పాటు చేస్తూ, అదే సందర్భములో పై భాగంలో కొట్లను నిర్మిస్తే స్థానికులకు బ్రతుకుతెరువుతోపాటు కార్పోరేషన్‌కు ఆదాయం లభిస్తుంది.

(2) డివిజన్‌లోని ఫోర్‌మెన్ బంగ్లా కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ అవసరముంది. అలాగే ఆ ప్రాంతంలో పాడైపోయిన మెట్లు మరియు రోడ్డులను బాగు చేయాలి.

119/225- 36వ డివిజన్‌లో ఎప్పుడో నిర్మాణం జరిగిన పాత కాలంనాటి వాటర్ పైపు లైనుల వల్ల అనేక ప్రాంతాల్లో వాటర్ పైపులు లీకులు అవుతూ, కుళాయిల ద్వారా కలుషిత నీరు వస్తోంది. దీనివల్ల డివిజన్‌లో ఈ మధ్యకాలంలో నీటి కంప్లయింట్‌లు పెరిగాయి. కావున తక్షణమే కాలం చెల్లిన వాటర్ పైపు లైన్లను మార్చి వాటిస్థానే కొత్త వాటర్ పైపు లైన్ల ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

## ది.28-07-2015న జరిగిన క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించబడిన అంశములు

120/226- "కనకదుర్గ అమ్మవారి" దర్శనార్థముగా వచ్చే వేలాది యాత్రికులవలన ఒన్ టౌన్ ప్రాంతమునందు వారి వారి వాహనములను పార్కు చేసుకొనుటకు ప్రస్తుతము వున్న స్థలము సరిపోకపోవుట వలన తరచుగా ట్రాఫిక్‌కు అంతరాయము ఏర్పడుచున్నది.

గతములో క్రింద పేర్కొన్న రోడ్లను వన్ వే గా ప్రకటించినప్పటికిని, వాటిని సూచించే సైన్ బోర్డులు లేనికారణముగా, రోడ్లపై వెళ్ళే వాహనదారులు యిబ్బందులకు గురి అగుచున్నారు. కావున వెనువెంటనే నో ఎంట్రీ / వన్ వే సైన్ బోర్డులు, నో పార్కింగ్ మరియు స్కూలు జోన్లను తెలియపర్చు బోర్డులను ఏర్పాటు చేసిన ఎడల ట్రాఫిక్ నియంత్రించబడడమే కాక రోడ్డు ప్రమాదాలను తగ్గించుటకు అవకాశము కల్గును.

1. శివాలయం వీధి నుండి కాళేశ్వరరావు మార్కెట్టు నుండి మెయిన్ బజారు
   వెహికిల్ జోను లేదు.

2. పంజా సెంటరు నుండి కాళేశ్వరరావు మార్కెట్టు మీదుగా బి.ఆర్.పి.రోడ్డు వరకు
   నో ఎంట్రీ / ఒన్ వే

3. లోబ్రిడ్జి నుండి పంజా సెంటరు గూడ్సు షెడ్ రోడ్డు నుండి బి.ఆర్.పి.రోడ్డు కాన్వెంటు రోడ్డు వరకు
   నో ఎంట్రీ / ఒన్ వే

1. పరశురామయ్య వీధి -నో పార్కింగు
2. వాగు సెంటర్ - నో పార్కింగు
3. భ్రాహ్మణ వీధి. - చూసి వెళ్ళాలి
4. లో బ్రిడ్జి - ఒన్ వే
5. ప్రకాశం బ్యారేజి -రైట్ టర్న్ / లెఫ్ట్ టర్న్
6. కందుల వారి వీధి - నో పార్కింగు
7. సర్దార్ మురుపిల్ల చిట్టియ్య రోడ్డు - నో పార్కింగ్
8. దాసాంజనేయ స్వామి గుడి - నో పార్కింగ్
9. ఆర్.ఆర్. అప్పారావు వీధి - నో పార్కింగ్
10. సుబ్రమణ్యం వీధి - నో పార్కింగ్
11. కోమల విలాస్ వీధి - నో పార్కింగ్
12. పూలభావి వీధి - నో పార్కింగ్ / ఒన్ వే
13. అట్‌కిన్‌సన్ స్కూలు దగ్గర - స్కూల్ జోన్
14. ఎస్.కె.పి.వి.వి. హిందూ హై స్కూల్ దగ్గర - స్కూల్ జోన్
15. బాపనయ్య స్కూల్ దగ్గర - స్కూల్ జోన్
16. భవన్నారాయణ వీధి - ఒన్ వే
17. పీనా మొహిద్దీన్ వీధి - నో పార్కింగ్ / ఒన్ వే
18. జోజినగర్ సెంటర్ - స్పీడ్ లిమిట్ బోర్డు
19. సితార సెంటర్ - నో పార్కింగ్
20. చిట్టినగర్ సెంటర్ - నో పార్కింగ్
21. సాయిరాం థియేటర్ సెంటర్ - నో పార్కింగ్
22. డాన్ బాస్కో స్కూల్ - స్కూలు జోన్
23. నల్లకుంట - స్పీడ్ లిమిత్ బోర్డు
24. లారీ స్టాండు - నో పార్కింగ్
25. స్వాతి సెంటర్ - నో పార్కింగ్
26. గొల్లపూడి హైస్కూలు ఇరు ప్రక్కల - స్కూల్ జోన్
27. అట్‌కిన్‌సన్ స్కూలు - స్కూల్ జోన్.

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.23, తేది: 20-05-2015 నందు పరిశీలనార్థము వాయిదా వేయడమైనది. తదుపరి క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ

సమావేశము వారి తీర్మానము నెం.29, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

121/227- విజయవాడ నగరము నుండి వెళ్ళే NH-16 & 65 ల చుట్టు ప్రక్కల అంతా జనావాసములు వుండుటవలన మరియు వాహనముల ట్రాఫిక్ చాలా ఎక్కువగా వుండుటవలన, సదరు ప్రాంతములో అంతర్గత రోడ్లు / సమాంతరముగా వున్న రోడ్ల నుండి వాహనములు నేషనల్ హైవే పైకి వచ్చే సందర్భములో నేషనల్ హైవే పై వెళ్ళే వాహనములకు ఆటంకములు కల్గుటయే కాక, తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుటకు కారణముగా వున్నవి.

NH-16 & 65 ప్రాంతములోని ట్రాఫిక్ నియంత్రణకు మరియు రోడ్డు ప్రమాదాల నివారణకుగాను, రెండు మరియు మూడు చక్రముల వాహనములన్నియును స్క్యూ బ్రిడ్జి నుండి PNBS వరకు ప్రక్కనేవున్న ఫీడర్ రోడ్డు పైనే ప్రయాణించుటకుగాను ఫీడర్ రోడ్డు నందు ప్రస్తుతము వున్న స్పీడ్ బ్రేకర్లు మరియు ఆక్రమణదారులను తొలగించిన ఎడల NH5 కి యిరువైపుల వున్న ట్రాఫిక్ రద్దీ తగ్గి ట్రాఫిక్ క్రమబద్దీకరించబడును.

స్క్యూ బ్రిడ్జి నుండి స్వర్గపురి వరకు వున్న ఫీడర్ రోడ్డు మొత్తము రిపేర్లు చేయటమే కాక క్రింద పేర్కొన్న ముఖ్యమైన ప్రాంతములలో రోడ్డును వెడల్పు చేయుటయే కాక ఎత్తుగా వున్న ప్రాంతానికి అనుగుణంగా లెవల్ చేయాల్సివుండును.

1. నేతాజీ బ్రిడ్జి ఫ్రీ లెఫ్ట్
2. నేతాజీ బ్రిడ్జి రింగు - ఫీడర్ రోడ్డు వైపు
3. ఫీడరు రోడ్డు వద్ద లో బ్రిడ్జి
4. అమెరికన్ హాస్పటల్ రోడ్డు బస్ స్టాప్
5. సత్యం హోటల్ ఎటాచ్‌మెంట్ రోడ్డు.

**2.** హైవే ని అప్రోచ్ అయ్యే ఈ క్రింద పేర్కొన్న ఫీడరు రోడ్లను క్లోజ్ చేయాల్సివున్నది.

ఎ. బాపనయ్య నగర్ రోడ్డు
బి. నెహ్రూనగర్ ఎంట్రన్స్ ఎం.హోటల్ ఎదురు.
సి. గౌతమీ నగర్ ఎదురు శ్రీనివాస టవర్స్
డి. నల్లగేటు డౌన్
ఇ. మెట్ల బజారు ఎంట్రన్స్ (పాత పోలీసు స్టేషన్ రోడ్)
ఎఫ్. గంగానమ్మ గుడి రోడ్డు.

**3.** హెవీ వాహనముల నిరోధమునకుగాను ఇనుప పోల్స్ ను ఈ క్రింది ప్రాంతములో ఏర్పాటు చేయాల్సివున్నది.

ఎ. స్క్యూ బ్రిడ్జి దగ్గర.
బి. కోతమిషన్ రోడ్డు
సి. స్వర్గపురి రోడ్డు.

**4.** స్క్యూ బ్రిడ్జి నుండి స్వర్గపురి వరకు వున్న ఫీడర్ రోడ్డు నందలి స్పీడ్ బ్రేకర్లను ఈ క్రింద పేర్కొన్న విధముగా మరియు కొన్ని ప్రాంతాలలోని రిప్లేస్ చేయాల్సి వున్నది.

<u>స్పీడ్ బ్రేకర్లు తొలగించాల్సిన ప్రాంతములు</u>

ఎ. సుగుణ ఆటో షెడ్
బి. రీడింగు రూము వద్ద నున్న గరికపాటి వెంకటేశ్వర రావు వీధి.
సి. ద్వారకా నగర్ మొదటి లైను.
డి. కోత మిషన్
ఇ. గంగానమ్మ గుడి
ఎఫ్. కనకదుర్గా ఆటో రిపేర్స్ (బందరు లాకులు ఎదురు)
జి. కృష్ణలంక పోలీసు స్టేషన్ ఎదురు
హెచ్. స్వర్గపురి రోడ్డు ఎదురు

స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయవల్సిన ప్రాంతములు
ఎ. ఉమ్మడిశెట్టి వెంకటేశ్వర రావు వీధి.
బి. సత్యనారాయణ నగర్ 1, 2 వీధులు
సి. రీడింగు రూము క్రింద
డి. గీతానగర్ కట్ట కోటి నగర్.

రోడ్డు మార్జిన్లు మరియు ఏలూరు లాకులవద్ద వున్న తూర్పు ఉత్తరముల వైపున వున్న కార్నర్ భాగమును పెట్టీ వెండర్లు మరియు హాకర్లు ఆక్రమించినారు. సదరు ఆక్రమణలు అక్కడ వున్న సత్యనారాయణపురం/ సింగ్ నగర్ బస్ స్టాప్ వరకు వున్నందున, ప్రయాణికులకు ట్రాఫిక్ జామ్‌ల వలన యిబ్బందులు మరియు ప్రమాదములకు హేతువగుచున్నందున 1) అక్కడవున్న ఆక్రమణలను తొలగించుటకు మరియు 2) క్రొత్తగా బస్ షెల్టరు మరియు బస్ బే నిర్మాణమును చేయవల్సివున్నది.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.24, తేది: 20-05-2015 నందు పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. తదుపరి క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.30, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

122/228 - PWD గ్రౌండ్స్‌లోని రైతు బజారుకు వచ్చే ప్రజలు వారి ఇష్టానుసారముగా వెహికిల్స్ ను పార్కింగు చేయుట వలన మరియు అక్కడ వున్న హాకర్లు / పెట్టీ వెండర్స్ వలన ట్రాఫిక్ కు యిబ్బంది కలుచున్నందున

1. వెంటనే PWD గ్రౌండు దక్షిణ పడమర భాగములో అనగా రైతు బజారు వెనుక ప్రక్క, ఫైర్ ఆఫీసు ప్రక్కగా పార్కింగును ఏర్పాటు చేసిన ఎడల రైతు బజారుకు వచ్చే వారికి పార్కింగ్ సమస్య లేకుండా చేయవచ్చును మరియు
2. పండ్లు అమ్ముకొనే వారికి మరియు హాకర్లకు ప్రత్యేకముగా ఒక గీతను మార్క్ చేసి, రంగు(Painting) వేయవల్సివున్నది.

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.25, తేది: 20-05-2015 నందు పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. తదుపరి క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.31, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

123/229 - బెజవాడ బార్ అసోసియేషను వారు వారి వాహనములను పార్కింగ్ చేసుకొనుటకు ఈ క్రింద సూచించిన ప్రాంతములలో పార్కింగు ప్రదేశమును ఏర్పాటు చేయవల్సినదిగా కోరినారు.

1. SBH Bank నుండి గోపాలరెడ్డి రోడ్డునకు దక్షిణము వైపుగా సివిల్ రోడ్డు బ్రాంచి నుండి పోలీసు క్వార్టర్సు వద్ద ద్విచక్రముల వాహనముల పార్కింగ్ చేసుకొనుటకు
2. ఐ.వి. ప్యాలెస్ అడ్జసెంట్ రోడ్డులో ఒక వైపుగా (ఐ.వి.ప్యాలెస్ మరియు ఈగిల్ బార్) ద్వి చక్ర వాహనములను పార్కింగ్ చేసుకొనుటకు
3. నక్కల రోడ్డుకి పడమర వైపు అనగా నాగేంద్ర స్వామి గుడి నుండి SBH Bank, సివిల్ కోర్టుల బ్రాంచి వద్ద 4 చక్రాల వాహనముల పార్కింగ్ ప్రదేశముల కొరకు

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.26, తేది: 20-05-2015 నందు పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. తదుపరి క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.32, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.75, తేది: 7-5-2015 నందు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేసినారు:**

124/230- 35వ డివిజనులో కొన్ని ప్రదేశములలో వాహనములు అతి స్పీడుగా నడుపుట వలన ప్రమాదములు జరుగుచున్నవి. ప్రమాదాలు నివారించుటకు ఈ క్రింది ప్రాంతాలలో స్పీడు బ్రేకర్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది;

(1) బై పాస్ రోడ్డు, చిట్టినగర్ ప్రాంతములో 5 చోట్ల

(2) కొండ్రు వారి వీధిలో 3 చోట్ల

(3) గొల్లపాలెం గట్టు రోడ్డులో 3 చోట్ల వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

(శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.75, తేది: 7-5-2015 నందు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేసినారు అందుపై ది.28-07-2015న గల క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.36 నందు మొదటి ప్రతిపాదన తిరస్కరిస్తూ, 2, 3 ప్రతిపాదనలు ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

**శ్రీమతి కొరికాని అనురాధ, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

125/231- 32వ డివిజను నందు గల చిట్టినగర్ ఏరియా నాలుగు రోడ్ల జంక్షన్ నందు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి విగ్రహమును ప్రతిష్టించుటకు స్థానికులు మరియు వార్డు మెంబరుగా నేను కూడా ప్రతిపాదించుచున్నాము.

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.37, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

126/232- 3వ డివిజన్ ప్రాంతములోని గుణదల ఆంజనేయస్వామి గుడి, గంగిరెద్దుల దిబ్బ ప్రాంతాలలో స్కూల్, గుడి, చర్చి మొదలగునవి ఉండుట వలన ఆ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. ఆ ప్రాంతంలో వాహన రాకపోకలు వేగంగా ఉండటం వలన పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగినవి. కావున గంగిరెద్దుల దిబ్బ, పాత గుణదల ఆంజనేయస్వామి గుడి ప్రాంతాలలో 4 స్పీడ్ బ్రేకర్స్ వెంటనే ఏర్పాటు చెయ్యవలసినదిగా ప్రతిపాదించడమైనది.

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.38, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

127/233- 3వ డివిజనులో మిధిలానగర్ నందు గల రెండవ రోడ్డుగా పిలువబడుచున్న ఈ రోడ్డుకు "శ్రీ సుంకర సీతారామయ్య" వీధిగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

(శ్రీ ఎస్.వి.బ్రహ్మేశ్వరరావు, మిధిలానగర్ గారి లేఖ యిందుతో జతపరచడమైనది)

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.39, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

<u>శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

128/234- 28వ డివిజనులోని పాత హౌసింగ్ బోర్డు కాలనీలోని మెయిన్ సెంటరు వద్ద నోబుల్ బహుమతి గ్రహీత మదర్ థెరిస్సా గారి విగ్రహమును, ఆమె పుట్టిన రోజైన ది.27-8-2015న వారి ఖర్చుపై ఏర్పాటు చేయుటకు మదర్స్ విజన్ ఆఫ్ ఇండియా (స్వచ్ఛంద సేవా సంస్థ) వారు ముందుకు వచ్చినారు.

స్థానిక ప్రజల కోరిక మేరకు రాజకీయాలకు అతీతముగా మదర్ థెరిస్సా గారి విగ్రహమును ఏర్పాటుచేయు వారి ప్రతిపాదనకు అనుకూలముగా ఉన్నాను. ఈ ప్రతిపాదనతోపాటు వారు ఇచ్చిన లెటరును కూడా జతపరచుచున్నాను.

కావున స్థానిక ప్రజల కోరిక మేరకు విషయమును పరిశీలించి తగు ఆదేశాలు ఇవ్వగలందులకు కోరుచున్నాను.

(మదర్స్ విజన్ ఆఫ్ ఇండియా వారి లేఖ తేది: 30-5-2015ను యిందుతో జతపరచడమైనది)

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.40, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

<u>శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

129/235- 3వ డివిజనులోని ESI ప్రాంతం నందు గల విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన జిమ్‌కు సరైన వసతులు లేక అక్కడికి వస్తున్న యువకులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. ఆ జిమ్‌ను పరిశీలించగా జిమ్ ఫ్లోర్‌తో పాటు జిమ్‌కి సంబంధించిన వస్తువులు బాగా పాడైనవి. ఇది యిలాగే కొనసాగితే జిమ్ పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వస్తుంది. కావున వెంటనే జిమ్‌ను, జిమ్‌లోని పరికరాలను రిపేర్లు చేసి అనేకమంది జిమ్‌ను వినియోగించుకోవటానికి సహాయపడవలసినదిగా కోరుచున్నాను.

<u>జిమ్‌లో రిపేర్లు చేయవలసిన అంశాలు:</u>

1) ఫ్లోర్ రిపేర్లు, ఫ్లోర్ మ్యాట్స్ కావలెను
2) జిమ్ పరికరాలను కొత్త కూషన్స్ వెయ్యడం
3) సైకిల్ రిపేరు, ట్విస్టర్స్ రిపేరు
4) ఫ్యాన్ మరియు ట్యూబ్‌లైట్స్, టాప్స్, బాత్‌రూమ్స్ రిపేరు
5) బెంచ్ మరియు జిమ్ మిషనరీ రిపేరు
6) కొత్త పరికరాలు కొనడం.

జిమ్ కోచ్‌ల యొక్క లేఖలను యిందుతో జతపరచడమైనది.

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.41, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

<u>శ్రీమతి కొరికాని అనురాధ, 32వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

130/236- 32వ డివిజన్‌లోని ఆంజనేయవాగు చివరి సందు, ట్రాన్స్‌ఫారం దగ్గర నుండి బూస్టర్ వరకు వున్న వీధి పేరు "దుక్క యల్లయ్య సందు" గా నామకరణము చేయుటకు అక్కడ వున్న ప్రజలు కోరుచున్నారు. ఆయన అక్కడ స్థిర నివాసి, స్వాతంత్ర్య సమర యోధుడు. కనుక, ఆ రోడ్డుకు "దుక్క యల్లయ్య సందు" గా నామకరణము చేయవలసినదిగా ట్రాఫిక్, స్పోర్ట్సు

కమిటీ వారిని కోరడమైనది. (సదరు ప్రతిపాదన స్థానిక నివాసస్థుల సంతకములతో కూడియున్నది).

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.42, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

131/237- భవానీపురం, విద్యాధరపురం ప్రాంతాలలో ప్రతిష్టాత్మకమైన మోడల్ రైతు బజారును ప్రజలు అధిక సంఖ్యలో వినియోగించుకుంటున్న ఈ రైతుబజారు ఉన్నటువంటి రోడ్డుకు ఎటువంటి పేరు లేదు. కావున ఈ రోడ్డుకి ప్రస్తుతం BT రోడ్డు, సైడు కాలువలు, LED బల్బులు ఏర్పరచి అలంకారముగా తయారుచేసినటువంటి ఈ రోడ్డుకు మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద అభిమానముతో అక్కడ నివసించుచున్న ప్రజల మరియు రైతు బజారుకి విచ్చేయుచున్న ప్రజల అభిప్రాయము మేరకు, డోరు నెం.76-14-59/1 నుండి 1-4-207/12 ముగింపు వరకు రోడ్డుకి **"శ్రీ నారా చంద్రబాబు నాయుడు రైతు బజరు రోడ్డు"** అని నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

(ఈ ప్రతిపాదనతో పాటు ప్రజల అభిప్రాయముల సంతకముల జాబితాను జతపరచడమైనది.)

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.44, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

132/238- శ్రీ గద్దే రామ మోహనరావు గారు, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వారి లేఖ నెం.1228/2015, తేది: 2-7-2015 ద్వారా స్వాతంత్ర్య సమరయోధుడు మరియు కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అనోసియేషను స్థాపనకు ఆద్యుడు, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అనోసియేషను మరియు మాహాత్మా గాంధీ ఆరోగ్య సదనము ద్వారా 1958 నుండి యోగాను ప్రోత్సహించి జూలై 2008న మరణించిన శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు గారి పేరును ఎన్.టి.ఆర్ సర్కిల్ నుండి చేపల మార్కెట్టు బ్రిడ్జి వరకు (కృష్ణవేణి విద్యా సంస్థల తూర్పు రోడ్డునకు) శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు గారి పేరును నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదన చేస్తూ, శ్రీమతి చెన్నుపాటి విద్య, భర్త: లేటు శేషగిరిరావు గారు, ఎక్స్-మెంబర్ ఆఫ్ పార్లమెంటు (లోక్‌సభ) విజయవాడ నియోజకవర్గము గారు విజయవాడ నగరపాలక సంస్థకు రూ.50,000/-లను విరాళముగా కార్పోరేషన్ బ్యాంకు బెంజి సర్కిల్ బ్రాంచి వారిచే జారీ చేయబడిన డి.డి.నెం.504587, తేది: 01-07-2015ను జతపరచినారు.

కావున శ్రీ గద్దే రామమోహనరావు, విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యునిచే ప్రతిపాదించబడిన, సదరు ప్రతిపాదనను ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారి నిర్ణయము కొరకు వ్రాయబడిన ఆఫీసు నోటును చదవటమైనది.

(Rc.G1-132190/15).

(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.45, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

**శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబర్ మరియు క్రీడలు, ట్రాఫిక్ కమిటీ ఛైర్మన్ గారి ప్రతిపాదన:-**

133/239- ఈనాడు దగ్గర నుండి N.T.R. సర్కిల్ వరకు గల డివైడర్‌లను తొలగించి ప్రజల సౌకర్యార్థం N.T.R. సర్కిల్ నుండి మార్క్ కృష్ణా ముందు డివైడర్‌ను తొలగించి ప్రజలకు వీలుకల్గే విధంగా అక్కడ యూ టర్న్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.46, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

**శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

134/240- 18వ డివిజన్ నందు గల వాటర్ ట్యాంక్ రోడ్డు, 7th day School Road, సుదర్శన రావు గారి వీధి, తాళ్ళూరి యాకోబు వీధి, కుటుంబ రావు గారి వీధి, బొడ్డు సుందరం వీధి, యం.కె. గాంధీ స్కూల్ రోడ్డు, 5వ నెంబర్ రహదారి నందు తీవ్రంగా ట్రాఫిక్ పెరగడం వలన స్పీడ్ బ్రేకర్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.48, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

135/241- 18వ డివిజన్ నందు గల శిఖామణి సెంటర్ వాటర్ ట్యాంక్ రోడ్డు వైపు వెళ్ళు మార్గము నందు గల నిరుపయోగముగా వున్నటువంటి బస్ షెల్టర్‌ను తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.49, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

**శ్రీ చెన్నుపాటి గాంధీ, క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ఛైర్మన్ గారి ప్రతిపాదన:-**

136/242- దివంగత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అయిన శ్రీ అబ్దుల్ కలాం గారు ఎన్నో రంగాలలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన తనకంటూ ప్రజలలో చిన్న పిల్లలతో సహా చెరగని ముద్ర వేసుకున్న, మరచిపోలేని రాష్ట్రపతిగా భారత దేశానికి ఎనలేని సేవచేసిన శ్రీ అబ్దుల్ కలాం గారు భువికి దివికి దిగివచ్చిన ఒక ధృవ తారగా వెలిగి ప్రజల మనస్సులలో నిలిచిపోయినటువంటి శ్రీ అబ్దుల్ కలాం గారి జ్ఞాపకార్థం విజయవాడ నగరములో ఆయన కాంస్య విగ్రహాన్ని విజయవాడ నగరపాలక సంస్థ తరపున ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ ఛైర్మన్‌గా, చెన్నుపాటి గాంధీ అయిన నాకు ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన అవకాశము నాకు దక్కినందుకు నా అదృష్టంగా భావిస్తున్నాను.

కనుక ఆయన విగ్రహాన్ని విజయవాడ నగరపాలక సంస్థ తరపున మంచి స్థలాన్ని చూసి ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారిని కోరుచున్నాను.
(క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము వారి తీర్మానము నెం.50, ది.28-07-2015 నందు ప్రతిపాదనను ఆమోదించినందున, కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు వుంచడమైనది).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

137/243- భారత ప్రభుత్వము వారు దేశములో 60 నగరములను సోలార్ నగరములుగా అభివృద్ధిపరచవలెనని గుర్తించినారు. సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము, డైరెక్టర్ వారి లేఖ నెం.40/09/2008-09/UICA(SE), Dt.08-02-2011 నందు విజయవాడను సోలార్ నగరముగా గుర్తించినట్లు తెలియపరిచినారు. సోలార్ నగరము అభివృద్ధి కార్యక్రమములో పర్యవేక్షించుటకు నెడ్ క్యాప్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించినారు.

సోలార్ నగరము అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణలో భాగంగా మరియు మేనేజింగ్ డైరెక్టర్, నెడ్‌క్యాప్, హైదరాబాద్ వారి యొక్క సూచన మేరకు ప్రధమముగా నగరములో 5 చోట్ల ఒక్కొక్కటి రూ.1.0 కోటి చొప్పున 100 KW సామర్ధ్యము గల సోలార్ సిస్టమ్స్‌ను (నెట్ మీటరింగ్ పద్ధతి) ఈ క్రింది ప్రదేశములో ఏర్పాటు చేయుటకు ది.14-10-13న మొత్తము రూ.5 కోట్లలో 50% కేంద్ర ఆర్థిక సహాయము కోరుచూ ప్రతిపాదనలు పంపించుట జరిగినది.

| క్ర.సం. | ప్రదేశము | సామర్ధ్యము | పథకము విలువ (రూ.) | కేంద్ర ఆర్థిక సహాయము(రూ.) |
|---|---|---|---|---|
| 1 | వి.యం.సి ప్రధాన కార్యాలయము | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 2 | వి.యం.సి కౌన్సిల్ హాల్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 3 | హెడ్ వాటర్ వర్క్స్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 4 | యస్.టి.పి., సింగ్ నగర్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| 5 | యస్.టి.పి., రామలింగేశ్వర్ నగర్ | 100 KW | 100 లక్షలు | 30 లక్షలు |
| | **మొత్తము** | **500 KW** | **500 లక్షలు** | **150 లక్షలు** |

సాంప్రదాయేతర ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము, డైరెక్టర్ వారి లేఖ నెం.40/09/2008-09/UICA(SE), Dt.22-09-2014న కేంద్ర ఆర్థిక సహాయము 30%గా ప్రతిపాదించి రూ.1.50 కోట్లు ఇస్తున్నట్లుగా మరియు ఈ ప్రాజెక్టు నెడ్‌క్యాప్, హైదరాబాద్ వారి ద్వారా ఏర్పాటు చేయవలసినదిగా తెలియపరిచినారు. ఈ 500 KW సోలార్ సిస్టమ్స్‌ను BOOT పద్ధతిన ఏర్పాటు చేయుటకు నెడ్‌క్యాప్ వారిని తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా C.R. No.488, dt.14-11-2014 నందు ఆమోదించటమైనది.

పై విషయము నందు తగు చర్యలు నిమిత్తము నెడ్‌క్యాప్ వారు 500 KW సోలార్ సిస్టిమ్స్‌ను BOOT పద్ధతిలో ఏర్పాటుచేసి, BOOT కాలపరిమితి 15 సంవత్సరములుగా నిర్ణయించి మరియొక 10 సంవత్సరములు అనగా మొత్తము 25 సంవత్సరముల పాటు ఈ సిస్టమ్స్ ను మెయిన్‌టెనెన్స్ చేయుటకు టెండర్లు పిలుచుట జరిగినది. ఈ టెండర్లను ఎవాల్యుయేషన్ చేయుటకు ఈ క్రింది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసినారు.

1. సూపరింటెండింగ్ ఇంజనీర్ - ఎ.పి.యస్.పి.డి.సి.యల్, విజయవాడ
2. సూపరింటెండింగ్ ఇంజనీర్ - విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్
3. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - నెడ్‌క్యాప్, హైదరాబాద్
4. జిల్లా మేనేజర్ - నెడ్‌క్యాప్ విజయవాడ.

ఈ టెండర్ల నందు ఇద్దరు (2) బిడ్డర్స్ పాల్గొనగా టెండర్ కమిటీవారు టెక్నికల్ ఎవాల్యుయేషన్ చేసి తదుపరి ఫైనాన్సియల్ ఎవాల్యుయేషన్ ద్వారా వారిలో క్వాలిఫైడ్ టెండరుదారుడైన మెసర్స్ పిపియస్ ఎన్విరో, హైదరాబాద్ వారు కేంద్ర ఆర్థిక సహాయము (రూ.1.50 కోట్లు) పోగా మిగిలిన మొత్తము రూ.3.50 కోట్లు వ్యయముతో సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి 15 సంవత్సములు బూట్ కాలపరిమితి అంతయూ ఈ సోలార్ సిస్టమ్స్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌కు ఒక యూనిట్ కి రూ.6.98 పైసలు చొప్పున వి.యం.సి వారిచే చెల్లించుటకు మరియొక 10 సం.ములు ఉచితముగా విద్యుత్ ఇచ్చుటకు మరియు మొత్తం 25 సం.ములు ఈ సిస్టమ్స్ వారి ద్వారానే మెయింట్‌నెన్స్ చేయుటకు అంగీకరించుచూ టెండరు వేసినారు.

దీనిపై మేనేజింగ్ డైరెక్టర్, నెడ్‌క్యాప్, హైదరాబాదు వారు టెండర్‌కు అమోదము తెలుపుచూ ఢిల్లీలో BOOT పద్ధతిన ఏర్పాటు చేసినటువంటి అదేరకమైన సోలార్ సిస్టమ్స్‌తో పోల్చిన యెడల క్వాలిఫైడ్ టెండరుదారుడైన మెసర్స్ పిపియస్ ఎన్విరో, హైదరాబాదు వారు వేసినటువంటి టెండరు తక్కువగాను మరియు నగరపాలక సంస్థలకు ఉపయోగకరము మరియు లాభదాయకమైనదని మేనేజింగ్ డైరెక్టర్, నెడ్‌క్యాప్, హైదరాబాదు వారి లేఖ No.NREDCAP/SE/ Solar City/2015/3430, dt.23.05.2015 ద్వారా తెలియజేసినారు, డిస్ట్రిక్ట్ మేనేజర్, నెడ్‌క్యాప్ విజయవాడ వారు లేఖ నెం.NRED CAP / SP / Solar City /2015 / 1739, dt.10.07.2015 ద్వారా వర్క్ ఆర్డర్ (LOA) M/s. పి.పి.యస్ ఎన్విరో, హైదారాబాద్ వారికి ఇచ్చినారు మరియు M/s. పి.పి.యస్ ఎన్విరో, హైదరాబాద్ వారితో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (P.P.A) అవ్వవలసినదిగా డిస్ట్రిక్ట్ మేనేజర్ నెడ్‌క్యాప్ వారు లేఖ నెం. NREDCAP / VJA/ Solar City / 2015-16/ 1745, తేది.17-07-2015 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ వారిని కోరియున్నారు.

కావున మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ వారి లేఖ ప్రకారం M/s. పిపియస్ ఎన్విరో, హైదరాబాద్ వారి ద్వారా సోలార్ సిస్టమ్స్‌ను BOOT పద్ధతిలో ఏర్పాటు చేసి నిర్వహించుటకు మరియు వారు ఉత్పత్తి చేసిన విద్యుత్తుకు ఒక యూనిట్‌కి రూ.6.98 పైసలు చొప్పున 15 సంవత్సరములపాటు చెల్లించుటకు మరియు 15 సం.ములు BOOT పిరియడ్ పూర్తి అయిన తరువాత ఈ సిస్టమ్స్ ను మిగిలిన 10 సం.ములు కూడా వారి చేత ఉచితంగా మెయిన్‌టెయిన్ చేయించుచూ ఉత్పత్తి అయిన విద్యుత్‌ను నగరపాలక సంస్థ వారు ఉచితంగా వినియోగించుకునే విధంగా M/s. పి.పి.యస్ ఎన్విరో, హైదరాబాద్ వారితో అయినటువంటి (P.P.A) పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ కాపీని సమాచార నిమిత్తం కౌన్సిలు వారి ముందుంచటమైనది.

(Rc.E3.148888/2008)

సెక్రటరీ i/c.
విజయవాడ నగరపాలక సంస్థ.

**శ్రీ పి.జె. చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సి. గారిచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:-**

138/244- నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలతోపాటుగా విభజన చట్టములోని వివిధ సంస్థల ఏర్పాటు, వెసులబాటుల ఏర్పాటులో జరుగుతున్న తీవ్రమైన జాప్యం మరియు సందిగ్ధతలను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వము తక్షణ చర్యలు చేపట్టు విషయములో నేడు మన రాష్ట్ర ప్రజానీకం ఎంతో ఉద్విగ్నతతో ఎదురుచూస్తోంది. పార్లమెంటు సమావేశాలలో మన ఎం.పి.లు రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో పోరాడుతున్నారు. వారినందరినీ నగరపాలక సంస్థ సమావేశం అభినందిస్తోంది.

కేంద్ర ప్రభుత్వం మాత్రం "పాము చావదు - కట్టె విరగదు" అనే సామెతగా వ్యవహరించడం రాష్ట్ర ప్రజలను తీవ్ర అసహనానికి గురిచేస్తోంది. కనుక వెంటనే పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసేలోగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించేందుకు అవసరమైన చట్టబద్ధ చర్యలు చేపట్టవలసిందిగా విజయవాడ నగరపాలక సంస్థ తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

సెక్రటరీ i/c.
విజయవాడ నగరపాలక సంస్థ.

**ఎజెండాలోని 10/116 వ అంశమునకు తెలుగు అనువాదము:-**

విషయము:- విజయవాడ నగరపాలక సంస్థ - స్మార్ట్ సిటీ మిషన్ ప్రారంభం స్మార్ట్ సిటీ నగరముల ఛాలెంజ్ నిమిత్తం తయారగు - నిర్వహణ మరియు ఆర్థిక పరమైన సామర్థ్యం - నగర ప్రజల సమావేశములు - నొర్కు సాధించుటకు కౌన్సిల్ వారి ఆమోదము పొందుట గురించి.

సూచిక:- 1) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి మో.మో నెం. 20950/ UBS/ 2015, తేది. 30-06-2015.

2) డి.ఓ లేఖ నెం.K 15016/10/SC-2015(Pt.II),తేది.08-06-2015 of Joint Secretary (UD & MD), MoUD, GOI స్మార్ట్ సిటీ కి సంబంధించిన గైడ్‌లైన్సు.

3) MoUD వారి సెక్రటరీ గారి లేఖ నెం.K.15016/10/SC/(Pt-II) తేది.26-05-2015.

4) గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు స్మార్ట్ సిటీ మిషన్ గైడ్ లైన్సు తేది. 25-06-2015

***

గౌరవ భారతదేశ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోదీ గారు ది. 25-06-2015 స్మార్ట్ సిటీస్ మిషన్ అను పథకమును ఆవిష్కరించినారు. నగర ప్రజల జీవన ప్రమాణములు మెరుగు పరుచుట. నగరాభివృద్ధి కొరకు 5 సంవత్సరములో ప్రణాళికా బద్ధముగా నిధులు విడుదల చేయుచూ ప్రజలను మరియు పెట్టుబడులను ఆకర్షించుట ఈ పథకము యొక్క ముఖ్యాద్దేశము.

నగరములలో ఉన్నత మౌళిక వసతులు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యున్నత జీవన ప్రమాణాలతో పాటు పరిశుభ్రమైన పరిసరాలను అందించుట. ఈ పథకము యొక్క ముఖ్య ప్రయోజనము. ఈ పథకము ద్వారా స్థిరమైన సమీకృత అభివృద్ధి పై దృష్టిసారించి నగరమును మోడల్‌గా అభివృద్ధి పరచి వర్దమాన నగరాలకు కాంతిదీపంగా తయారుచేయుట. ఈ స్మార్ట్ నగరము లోపల మరియు వెలుపల చేపట్టిన అభివృద్ధి ఒక ఉదాహరణగా దేశంలోని వివిధ ప్రాంతములలో గల మిగిలిన నగరాలను ఇలాంటి నగరాలుగా అభివృద్ధి చేయుటకు స్మార్ట్ సిటీస్ మిషన్ స్ఫూర్తిదాయకమవుతుంది.

స్మార్ట్ సిటీస్ ఛాలెంజ్ ద్వారా కొన్ని నగరములను ఎంపిక చేయుటకు కొన్ని నిబంధనలు, షరతులు పెట్టియున్నారు. స్మార్ట్ సిటీస్ గైడ్ లైన్సు ప్రకారం. మొదటి స్టేజిలో రాష్ట్రములో పోటీ ద్వారా ఎంపిక చేసిన నగరముల జాబితా తయారు చేసి గైడ్‌లైన్సు ప్రకారం అధిక స్కోరు ఆధారముగా కొన్ని నగరములను రాష్ట్రములో ఎంపిక చేసి ది.31-07-2015 రెండవ స్టేజిలోని స్మార్ట్ సిటీలను ఎంపికకు సిఫార్సు చేయబడును.

2 వ స్టేజిలో జాతీయ స్థాయిలో, రాష్ట్ర ప్రభుత్వములనుండి అందిన ప్రతిపాదనల ప్రకారము 100 నగరములు ఎంపిక చేయబడును. సదరు నగరముల ఎంపిక ఒక కమిటీ ద్వారా అనగా జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, సంస్థలు మరియు వ్యవస్థల ద్వారా జరుగును. ప్రారంభ సమావేశములో 20 నగరములను ఎంపిక చేయుటకు నిర్ణయించినారు.

ఈ పోటిలో అర్హత పొందిన నగరములలో ఒక ప్రత్యేక యంత్రాంగం యస్.పి.వి (స్పెషల్ పర్పస్ వెహికల్) ను ఏర్పాటు చేసి సదరు స్మార్ట్ నగరమునకు సంబంధించిన వారి ప్రపోజల్సును, మోడల్‌గా అభివృద్ధి పరచుటకు గల అవకాశములు, పద్ధతులు మరియు వారికి గల అవకాశములు సంబంధించిన ప్లాను సమర్పించ వలసియున్నది.

మొదటి రౌండులో రాష్ట్రమునకు సంబంధించి మూడు నగరముల ఎంపిక విజయవంతము కానిచో, అట్టి నగరములు లేక హై పవర్ స్టీరింగు కమిటి ( హెచ్.పి.యస్.సి.) వారు ప్రత్యేక యంత్రాంగం యస్.సి.పి వారి డెవలప్‌మెంటు ప్లాను పరిశీలనలోనికి తీసుకొని తదుపరి రౌండుకు అట్టి నగరములను పరిశీలనకు తీసుకొందురు. అట్టి నగరములకు సంబంధించి వారుతయారుచేసిన ప్రతిపాదనలను పరిశీలించి మొదటి రౌండుకు సమర్పించిన ప్రతిపాదనల ప్రకారం నిర్ణయించి అనగా డెవలప్‌మెంటు మోడల్‌ను పరిశీలించి తగు నిర్ణయము తీసుకొని వారికి స్మార్ట్ నగర అభివృద్ధికి కావలసిన తోడ్పాటును అందించి తదుపరి రౌండుకు ప్రతిపాదనలు పంపించెదరు.

:: 2 ::

ఈ స్మార్ట్ నగరముల ప్రాజెక్టును ముందుకు తీసుకొని పోవుటకు ప్రధానముగా 3 విభిన్నమైన కమిటీలు అనగా జాతీయ స్థాయి అపెక్సు కమిటీ, రాష్ట్రస్థాయి స్టేట్ లెవెల్ హై పవర్ స్టీరింగ్ కమిటీ (హెచ్.పి.యస్.సి.) మరియు నగర స్థాయి స్మార్ట్ నగర సలహా సంఘం యీ అభివృద్ధి మొత్తము నగర స్థాయిలో స్థాపించబడిన ఒక ప్రత్యేక యంత్రాంగం (యస్.పి.వి) ద్వారా నిర్వహించబడును.

ఈ స్మార్ట్ సిటీ పోటీలో పాల్గొన దలచిన యెడల, కౌన్సిల్ వారు స్కోరు కార్డు లో పొందుపరిచిన అన్ని నిబంధనలను పాటించవలెను. అది నగర స్థానిక సంస్థల యొక్క సామర్థ్యము, ఆర్థిక స్థితి వగైరా అన్ని కోణములలో పరిశీలించుటకు సహాయపడును.

స్కోరు కార్డు నిబంధనల ప్రకారం కౌన్సిల్ తీర్మానము ద్వారా ఆమోదము, ప్రజా సంఘముల సంప్రదింపులు, డిపార్టమెంటు వారి అంతరంగిక సంభాషణలు, అథారిటీలు, వగైరాలు ఏర్పాటు చేయవలయును. స్మార్ట్ నగర నిర్మాణంలో భాగంగా ఫారం 1 మరియు పార్ట్ 4 ప్రకారం కౌన్సిల్ వారు ప్రతివార్డులోనూ వార్డు లెవెల్‌లో సమావేశములు ఏర్పాటు చేసి స్మార్ట్ నగర ప్రణాళికను వివరించుచూ నిర్ణీతమైన అజెండా ప్రకారం వాటి ఉపయోగములు తెలియపరచవలెను.

స్మార్ట్ నగరముగా సెలక్టు చేయబడినచో ఒక ప్రత్యేక యంత్రాంగమును ఏర్పాటు చేయుటకు (యస్.పి.వి) కౌన్సిల్ అంగీకరించవలెను. స్థానిక సంస్థ వారు ప్రత్యేక యంత్రాంగము బాగా పనిచేయుటకు గాను వారికి కొన్ని అధికారములు యివ్వవలెను. ప్రభుత్వ రూల్సు, మునిసిపల్ యాక్టు ప్రకారం సంక్రమించిన అధికారములు, నిర్ణయములు చేయుటకు గల అధికారములను ప్రత్యేకంగా యంత్రాంగం (యస్.పి.వి.) ఎగ్జిక్యూటివ్ అధికారి వారికి అప్పగించవలెను. అర్బన్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు, స్థానిక స్వపరిపాలన సంస్థ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు యస్.పి.వి ప్రత్యేక యంత్రాంగంకు సంబంధించిన వార్డు, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుకు అధికారములు కల్పించుచూ ఆమోదము తెలుపవలెను. యీ ప్రత్యేక యంత్రాంగం బోర్డు డైరెక్టర్లులో రాష్ట్రస్థాయి అర్బన్ లోకల్ బాడీ స్థాయివారు సభ్యులైయుందురు. స్మార్ట్ నగరములకు సంబంధించిన వ్యవహారములలో కావలసిన అనుమతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వము స్టేట్ లెవెల్ హై పవర్ స్టీరింగు కమిటీలకు అవసరమైన అనుమతుల నిమిత్తము కౌన్సిల్ వారు తగిన తీర్మానములు చేయవలసివున్నది.

స్మార్ట్ నగర నిర్మాణ కార్యక్రమము మరియు నగర ప్రజల అభివృద్ధి నిమిత్తము 15 అంశముల కార్యక్రమమును కౌన్సిల్ వారు ఆమోదము నిమిత్తము సమర్పించడమైనది. ఈ ప్రకారం స్మార్ట్ సిటీ ఛాలెంజ్ పోటీలో విజయవాడ నగరపాలక సంస్థ పాల్గొనుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ద్వారా భారత ప్రభుత్వమునకు ప్రతిపాదనలు పంపుటకు, మంచి నిర్మాణములకు, అభివృద్ధికి అవసరమైన ప్రతి పాదనలతో ఆమోదము పొందుటకు కౌన్సిల్ వారు ఆమోదము తెలుపవలసినదిగా కొరడమైనది.

కావున సదరు విషయమును ఆమోదము కొరకు కౌన్సిలు వారి ముందుంచడమైనది. స్మార్ట్ నగర నిర్మాణమునకు అవసరమైన ప్రతిపాదనలను అంగీకరించుచూ సదరు స్మార్ట్ సిటీ గైడ్‌లైన్సు ప్రకారం ప్రతిపాదనలు ఆమోదించుటకు, ఒక వేళ సెలెక్టు అయిన యెడల సదరు నాణ్యమైన నగర మిషన్ గైడ్‌లైన్సు, షరతులు మరియు భారత ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ఆర్థిక సంస్థలు వగైరా వారి నిబంధనలను అంగీకరించుచూ ఒక ప్రత్యేక యంత్రాంగము ఏర్పాటుకు అంగీకరించుచూ కౌన్సిల్ వారు తీర్మానించవలసినదిగా కోరడమైనది.

(Rc.E9-134307 / 2015)

## ది.05-08-2015 బుధవారము ఉదయము గం.10.30ని.లకు జరుగు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి కొత్త రమాదేవి.
13. శ్రీ చెన్నుపాటి గాంధీ
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ కావటి దామోదర రావు
16. శ్రీ మద్దా శివ శంకర్
17. శ్రీమతి చోడిశెట్టి సుజాత
18. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
19. శ్రీమతి వీరమాచనేని లలిత
20. శ్రీమతి కోసూరు శైలజ
21. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
22. శ్రీ పల్లెం రవికుమార్
23. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
24. శ్రీ చందన సురేష్
25. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
26. శ్రీ గుండారపు హరిబాబు
27. శ్రీ షేక్ హబీబుల్లా
28. శ్రీ యేదుపాటి రామయ్య
29. శ్రీమతి బత్తిపాటి సంధ్యా రాణి
30. శ్రీమతి గుర్రం కనకదుర్గ
31. శ్రీమతి నాగోతి నాగమణి
32. శ్రీమతి కొరకాని అనురాధ
33. శ్రీ వెనుతురిమిల్లి హరనాధ స్వామి
34. శ్రీమతి సుకాషి సరిత
35. శ్రీమతి టిప్పరమల్లి జమల పూర్ణమ్మ
36. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
37. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
38. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
39. శ్రీ షేక్ ఆసిఫ్
40. శ్రీమతి పైడిమాల సుభాషిణి
41. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
42. శ్రీమతి కొండపల్లి అనసూయ
43. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
44. శ్రీ ఆత్కూరి రవికుమార్
45. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
46. శ్రీ గండూరి మహేష్
47. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
48. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
49. శ్రీ బుల్లా విజయ కుమార్
50. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
51. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
52. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
53. శ్రీమతి పిరియా జగదాంబ
54. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
55. శ్రీ నందెపు జగదీష్
56. శ్రీమతి పైడి తులసి
57. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
3. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
4. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
5. శ్రీ కోలపల్లి గణేష్

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ గద్దే రామ్మోహన్, ఎం.ఎల్.ఏ.,
2. శ్రీ పి.జె. చంద్రశేఖరరావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

### సంతాప తీర్మానములు:

1) భారత మాజీ రాష్ట్రపతి, భారత రత్న మరియు శాస్త్రవేత్త అయిన శ్రీ ఏ.పి.జె.అబ్దుల్ కలాం గారు ది.27-07-2015న దివంగతులైనారు. వారి మృతికి తీవ్ర విచారము వ్యక్తము చేస్తూ విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సమావేశము సంతాపం తెలియచేస్తుంది.

2) ఇటీవల రాజమండ్రిలో జరిగిన గోదావరి పుష్కరాలలో ప్రమాదవశాత్తు 27 మంది ఆకస్మికముగా మృతి చెందినందుకు తీవ్ర విచారము వ్యక్తము చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సమావేశము సంతాపం తెలియచేస్తుంది.

3) ఇటీవల ఊర్మిళా సుబ్బారావు నగర్‌లో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణముగా 5గురు మృతి చెందినందుకు తీవ్ర విచారము వ్యక్తము చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సమావేశము సంతాపము తెలియచేస్తుంది.

4) కృష్ణలంకలోని కె. సత్తిబాబు అను వ్యక్తి విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణముగా మృతి చెందినందుకు తీవ్ర విచారము వ్యక్తముచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు సమావేశము సంతాపము తెలియచేస్తుంది.

| | |
|---|---|
| 1/107 | 105/106వ అంశముపై గల తీర్మానము రద్దు కోరుచూ మేయరు గారి పోడియం వద్ద భైఠాయించుటయేగాక మేయరు గారి రూలింగ్స్‌కు విరుద్ధముగా ప్రవర్తించినందున, గౌ. మేయరు గారు వై.యస్.ఆర్.సి.పి. సభ్యులైన శ్రీమతి బి.నాగేంద్ర పుణ్యశీల-ఫ్లోర్ లీడర్, 48వ వార్డు మరియు వార్డు మెంబర్లైన శ్రీ యు. బహదూర్-14వ వార్డు, శ్రీ బి. విజయకుమార్, 50వ వార్డు, శ్రీమతి పి. సుభాషిణి-41వ వార్డు, శ్రీమతి టి.జమల పూర్ణమ్మ-35వ వార్డు, శ్రీమతి యం.డి. కరీమున్నీసా-54వ వార్డు, శ్రీమతి బి.సంధ్యారాణి-29వ వార్డు, శ్రీమతి ఎ. శ్రీ శైలజ - 59వ వార్డు, శ్రీ షేక్ ఆసిఫ్-40వ వారలను సభ నుండి సస్పెండ్ చేయటమైనది.<br>డి.07-05-2015 నాటి కౌన్సిల్ తీర్మానములను ధృవపరచటమైనది. |
| 2/108 | ప్రశ్నలు- సమాధానములు |
| 3/109<br>4/110<br>5/111<br>6/112<br>7/113<br>8/114 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 9/115 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 10/116 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 11/117 | 3వ అంశములో సూచించిన విధముగా గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపధికపై షాపులు ముందుగా ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించి, వచ్చిన నిధులతో కార్పోరేషన్ వారిచే నిర్మాణము చేపట్టవలసిన విధముగా ఆమోదించడమైనది. |
| 12/118 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 13/119 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 14/120 | 3వ అంశములో సూచించిన విధముగా కార్పోరేషన్ నిధులు మరియు ఆర్థిక సంస్థల ఋణ సహాయముతో పై తెలిపిన విధముగా 13 అంతస్తుల ఆఫీసు భవన నిర్మాణము చేపట్టుటకు కౌన్సిలు తీర్మానాన్ని ఆమోదిస్తూ, రాష్ట్ర ప్రభుత్వము ఆమోదము కొరకు ఉంచడమైనది. |
| 15/121 | ఆ ప్రాంతములో నివాసము ఉంటున్న వారికి ప్రత్యామాయాన్ని చూపించవలసినదిగా కోరుతూ ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 16/122 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 17/123 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 18/124 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 19/125 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 20/126 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 21/127 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 22/128 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 23/129 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 24/130 | వాయిదా వేయడమైనది. |
| 25/131 | కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 26/132 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 27/133 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 28/134 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 29/135 | వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ తీర్మానించడమైనది. |
| 30/136 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 31/137<br>33/139<br>34/140 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 32/138 | రాష్ట్ర ప్రభుత్వముచే చేపట్టబడిన జన్మభూమి కార్యక్రమములో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారుల పరిశీలనలో ఉన్నందున ఈ అంశము తీర్మానించవలసిన అవసరము లేదని భావించడమైనది. |
| 35/141 | అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 36/142 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 37/143 | ఎ.పి.ట్రాన్స్‌కో అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 38/144 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 39/145 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 40/146 | రాష్ట్ర ప్రభుత్వము ఋణ మాఫీలు దశల వారీగా చెల్లించుట జరుగుచున్నది. |
| 41/147 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 42/148 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 43/149 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 44/150 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 45/151<br>77/183 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నది. |

| | |
|---|---|
| 46/152 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 47/153 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 48/154 | నగరపాలక సంస్థలోని షాపింగు కాంప్లెక్సులలోని షాపుల యజమానుల పేర్లు మార్పిడి విధానమును అమలు చేయుటకు అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 49/155 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 50/156 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 51/157 | కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 52/158 | ఈ అంశము రైల్వే వారి పరిధిలో ఉన్నది. |
| 53/159 | కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 54/160 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 55/161 | ఆమోదించడమైనది. |
| 56/162 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 57/163 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 58/164 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 59/165<br>60/166 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 61/167 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 62/168 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 63/169 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 64/170 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 65/171 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 66/172 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 67/173 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 68/174 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 69/175 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 70/176 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 71/177 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 72/178 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 73/179 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 74/180 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 75/181 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 76/182 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 78/184 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 79/185 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 80/186 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 81/187 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 82/188 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 83/189 | సదరు అంశము కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగును. |
| 84/190 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 85/191 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 86/192 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 87/193 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 88/194 | 25/131వ అంశము కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| **అదనపు అంశములపై చేయబడిన తీర్మానములు** | |
| 89/195 | ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 90/196 | మేయరుగారి అధ్యక్షతన యం.పి., ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సి., మరియు నగర ప్రముఖులతో కమిటీ ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 91/197 | రికార్డు చేయడమైనది. |
| 92/198<br>117/223 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 93/199 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 94/200 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 95/201 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 96/202 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 97/203 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 98/204<br>109/215 | రాష్ట్ర ప్రభుత్వము తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 99/205 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 100/206 | ఎ.పి.ట్రాన్స్‌కో అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 101/207 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 102/208 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 103/209 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 104/210 | సంబంధిత అధికారులను అంచనాలు సమర్పించవలసినదిగా కోరడమైనది. |
| 105/211 | ఎ.పి.ట్రాన్స్‌కో అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 106/212 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 107/213 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 108/214 | సంబంధిత అంశమును అన్ని పార్టీల ఫ్లోరు లీడరులతో చర్చించి తదుపరి సమావేశములో ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 110/216 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 111/217 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 112/218 | రాష్ట్ర ప్రభుత్వము కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని, యుద్ధ ప్రాతిపథికన తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది. |
| 113/219 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 114/220 | కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 115/221 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 116/222 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 118/224 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 119/225 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 120/226<br>121/227<br>122/228<br>123/229 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 124/230 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 125/231 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 126/232 | పాసింగ్. |
| 127/233 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 128/234 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 129/235 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 130/236 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 131/237 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 132/238 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 133/239 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 134/240 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 135/241 | ఆమోదించడమైనది. |
| 136/242 | ఆమోదించడమైనది. |
| 137/243 | ఆఫీసు ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 138/244 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.6.50 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- జి.నాగరాజు,
సెక్రటరీ i/c. మరియు
అదనపు కమీషనర్ (జనరల్),
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.